



## జిల్లా ప్రధాన ఆస్పత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
గురువారం 26, సెప్టెంబర్ 2024 16 పేజీలు





# ధరల..మోత

కొత్తగూడెం ప్రతినిధి,ప్రభాతవార్త : రోజురోజుకు నిత్యావసర వస్తువులు, మరోవైపు కూరగాయల ధరలు విపరీతంగా పెరుగుతున్నాయి. పాలకులు ధరలను నియంత్రించడంలో విఫలమవుతున్నారు. సామాన్యులకు నిత్యవసర, కూరగాయల ధరలు అందుబాటులో లేకుండా పోతున్నాయి. నిత్యము కూలి పని చేసుకుని పదో పరకో సంపాదించుకునే సామాన్యులుపై భారం పడుతుంది. కూలి పని చేసి రోజు 500 రూపాయలు సంపాదించుకున్నప్పటికి పరికెడు సరుకులు కొనుగోలు చేసుకునే పరిస్థితి లేకుండా పోయింది. దీంతో వారి జవన విధాన పరిస్థితులు అధ్వాన్నంగా తయారయ్యాయి. గత వారం పది రోజుల్లో ఒకసారిగా ధరలు పెరగడంతో ప్రజలు అయోమయం చెందుతున్నారు. మధ్యతరగతి ప్రజలు పస్తులు ఉండాల్సిన పరిస్థితి నెలకొంది.

- పెరుగుతున్న నిత్యవసర వస్తువులు, కూరగాయల ధరలు
- సామాన్యులపై మోయలేని భారం
- ధరల నియంత్రణపై ప్రభుత్వాలు దృష్టి సారించాలంటున్న జనం
- వణికిస్తున్న వంట నూనెల ధరలు

2వ పేజీలో...

నిత్యవసర వస్తువులు, కూరగాయల ధరలు నింగి నంటడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ధరలు పెరుగుతున్నప్పటికి బ్లాక్ మార్కెంటిగ్కు నియంత్రించడంలో సామాన్యులకు తక్కువ ధరకు సరుకులు అందించడంలో ప్రభుత్వము దృష్టి పెట్టకపోవడం అన్యాయం అంటున్నారు. సామాన్యుల జీవనం భారంగా పరిణమించిన తరుణంలో ధరల పెరుగుదల వారిని మరింత ఆర్థిక ఇబ్బందులకు గురిచేస్తుంది. లీటర్ సన్‌ఫ్లవర్ నూనె 105 రూపాయలు ధర పలకగా ప్రస్తుమ 125 రూపాయలకు చేరింది.

### భవిష్యత్ తరాలకు ఉపయోగపడేలా..

# అభివృద్ధి చేయాలి





2 లో..

ఖమ్మం, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త: మనం చేపట్టే ప్రతి అభివృద్ధి పని భవిష్యత్తు తరాలకు ఉపయోగపడాలని రాష్ట్ర వ్యవసాయం మార్కెటింగ్, సహకార, చేనేత,

- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- నీటి ప్రవాహక దారులను ఆక్రమిస్తే విపత్తులు తప్పవు
- డ్రైయిన్ నిర్మాణం సమయంలో సరైన లెవల్స్ మెయింటైన్ చేయాలి
- 16వ డివిజన్‌లో 50లక్షలతో చేపట్టిన స్టార్మ్ వాటర్ డ్రైయిన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల

### ప్రమాదాలకు నిలయంగా

# ఆర్వోబి

మధిర,ప్రభాతవార్త

నియోజకవర్గ కేంద్రంగా ఉన్న మధిర పట్టణంలో ప్రధాన మార్గంగా ఉన్న రహదారిపై ఉన్న రైల్వే ఓవర్‌బ్రిడ్జి పై ఏర్పడిన గుంతలు ప్రమాదసంకేతాలను నిత్యం చూపుతున్నా అధికారుల్లో స్పందన కరువైంది...సుమారు 23ఏళ్ళ క్రితం నిర్మాణం చేపట్టిన ఈబ్రిడ్జిపై మరమ్మతులు నిర్వహించాల్సిన అధికార యంత్రాంగం దశాబ్ధకాలంగా నిమ్మకునీరెత్తినట్లు వ్యవహారిస్తోంది....బ్రిడ్జిపై ఏర్పడిన గుంతలు, జాయింట్‌ల వద్ద గుంతలతో బయటకు వచ్చిన ఇనుప సువ్వలు ప్రమాదాలకు కారణంగా మారుతున్నాయి... స్వయంగా డిప్యూటీసిఎం హోదాలో భట్టివిక్రమార్క ఆదేశాలు ఇచ్చినా అధికారులు మరమ్మతు అంశంపై ఖర్చుల అంచనాల నివేదికలకే పరిమితం కావడం వారి నిర్లక్ష్యపు విధినిర్వహణలకు పరాకాష్టగా మారింది.

- -దశాబ్ద కాలంగా మరమ్మతులకు నోచుకోని వైనం
- -'డిప్యూటీ సిఎం' ఆదేశాలతో నివేదికలకే పరిమితం

2 లో..

# రోడ్డు ప్రమాదాలను సమన్వయంతో నివారించాలి : కలెక్టర్

16 లో..

కొత్తగూడెం కలెక్టరేట్, సెప్టెంబర్25 - ప్రభాతవార్త: రోడ్డు ప్రమాదాల్లో ఎవరూ ప్రాణాలను కొల్పోకుండా, వైకల్యాలు సంభవించకుండా ప్రమాదాల నివారణకు అన్నిశాఖలు కృతనిశ్చయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ జితేశ్ వి పాటిల్ అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లో రోడ్డుభద్రతపై జిల్లాస్థాయి అధికారులతో సమీక్షా సమావేశాన్ని జిల్లా కలెక్టర్ జితేశ్ వి పాటిల్, ఎస్పీ రోహిత్‌రాజ్‌లు నిర్వహించారు.



# ధరల మోత

**(మొదటి పేజీ తరువాయి..)**

ఒకసారిగా 20 నుండి 30% మేరకు ధరలు పెరగడతో సామాన్యులు ఆలోచనలో పడ్డారు. ఫైన్‌రకం బియ్యం కిలో 70 రూపాయలు ధర పలుకుతుంది. ముందు ముందు మరింత ధర పెరుగుతుందేమోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. టమాటా కిలో 60 రూపాయలకు చేరింది. ఉల్లి కూడా అందే బాటలో ఉందది. సన్నబియ్యం మరింత ప్రియమైంది. పప్పుల ధరలు పెరిగినట్లుగానే సన్నబియ్యం ధరలు కూడా పెరుగుతూ పోతున్నాయి. సన్న రకాల ధాన్యాన్ని క్వింటాలుకు రూ. 2,500 నుండి రూ. 3,000 లకే రైతుల నుండి మిల్లర్లు కొనుగోలు చేస్తున్నారు. సన్న బియ్యానికి డిమాండ్ ఉండటంతో అధిక రేట్లకు విక్రయిస్తున్నారు. బియ్యం మార్కెట్ పై నియంత్రణ లేకపోవడంతో ఇష్టానుసారంగా అమ్ముతున్నారు. శనగపప్పు కిలో 85 రూపాయలు ధర పలకగా ప్రస్తుతం 110 రూపాయలకు చేరింది. మరింత పెరిగే అవకాశం ఉందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పప్పుల ధరలు కూడా విపరీతంగా పెరుగుతున్నాయి. వంటనూనెలపై దిగుమతి సుంకం 20 శాతం మేరకు పెంచుతూ కేంద్ర ప్రభుత్వము నిర్ణయించడంతో ధరలు ఒక్కసారిగా పెరిగాయి. పొద్దు తిరుగుడు, సోయాబీన్, రిఫైండ్ పామాయిల్, వేరుశనగ నూనెలపై దిగుమతి సుంకం 12.5% నుంచి 32.5%కు పెంచినట్లు కేంద్ర ప్రభుత్వము ఈ మధ్యకాలంలో ప్రకటన చేసింది. ఆ తర్వాత వెంటనే నూనెల ధరలు 20% మేరకు ఒక్కసారిగా పెరిగాయి. వేరుశనగనూనె 170 రూపాయలకు చేరింది. స్టాక్ ఉన్న సరుకులపై కూడా పెరిగిన రేట్లు అమలు చేస్తున్నారు. దీంతో ప్రజలపై మరింత భారం పడుతుంది. విజయ వంట నూనె ధరలు కూడా బాగా పెరిగాయి. స్టాక్ ఉన్న వస్తువులను పాత ధరలకే విక్రయించాలని కేంద్ర ప్రభుత్వము సూచించినప్పటికీ వ్యాపారస్తులు అమలు చేయకపోవడంతో పట్టించుకునే నాధుడే కరువయ్యారు. ధరలు దసరా పండుగ నాటికి మరింత పెరుగుతాయని ప్రచారం జరుగుతుంది. ఇది ఇలా ఉండగా ఈ నెలలో భారీ వర్షాలు కురవడం వరదలు రావడంతో ఉల్లి, వెల్లుల్లి ధరలు విపరీతంగా పెరిగాయి. రాష్ట్రంలో వెల్లుల్లి కిలో 350 రూపాయలు ధర పలుకుతుండగా, ఉల్లికిలో 60 రూపాయలకు చేరింది. వరదలు, వర్షాలనే పద్యంలో వీటి ధరలు పెంచక తప్పలేదు. వెల్లుల్లి మధ్యప్రదేశ్ రాష్ట్రం నుంచి 30 నుంచి 40% వరకు దిగుమతి చేసుకుంటున్నారు. అంతేకాకుండా వెల్లుల్లి రాజస్థాన్, ఉత్తర ప్రదేశ్, గుజరాత్, రాజస్థాన్, పంజాబ్‌రాష్ట్రాల్లో కూడా పండిస్తారు. వాతావరణ పరిస్థితుల్లో మార్పుల కారణంగా ఆయా రాష్ట్రాల్లో దిగుబడి తగ్గింది. దీంతో వెల్లుల్లి రేటు భారీగా పెరిగింది. మున్ముందు మరింత పెరిగే అవకాశం లేకపోలేదు. ఉల్లి కూడా 60 రూపాయల నుంచి మరింత పెరగవచ్చని భావిస్తున్నారు. కందిపప్పు కిలో 150 నుంచి 180 రూపాయలకు పెరిగింది. పెసరపప్పు కిలో 130 నుంచి 150 రూపాయలకు చేరింది. కూరగాయల విషయానికొస్తే పచ్చిమిర్చి కిలో 120 రూపాయలకు ధర చేరింది. క్యాలిఫ్లవర్ కిలో 150 రూపాయలు ధర పలుకుతుంది. టమాట, బీరకాయ, దోసకాయ, పొట్లకాయ, బెండకాయ, వంకాయ కూరగాయలు కిలో ధర 60 రూపాయలు పలుకుతుంది. చిక్కుడు బీన్స్ కిలో 120 రూపాయలకు చేరింది. ధరలు మాత్రం పెరుగుతూ పోతున్నాయి. తప్ప నియంత్రించడంలో ప్రభుత్వాలు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నాయని ప్రజల విమర్శిస్తున్నారు. మార్కెట్లో ధరలు విపరీతంగా ఉన్నందున ప్రభుత్వము రేషన్ దుకాణాలు, రైతు బజార్ల ద్వారా తక్కువ ధరలకు ఉల్లిగడ్డలు, ఉప్పు, పప్పులు తదితర నిత్యవసర వస్తువులు సరఫరా చేస్తే బాగుంటుందని ప్రజలు అభిప్రాయడుతున్నారు. రోజురోజుకు కూరగాయల తోటలు సాగు చేసే ఎకరాల సంఖ్య తగ్గుతుంది. సాగు చేసినప్పటికీ వాతావరణ పరిస్థితులు అనుకూలించడకపోవడంతో దిగుబడి తగ్గి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. అంతేకాకుండా దిగుబడి తగ్గిన నేపథ్యంలో దరలు పెంచక తప్పడంలేదు. సామాన్యులపై భారం పడుతుంది. నిత్యవసర వస్తువుల ధరలను తగ్గించాలని వామపక్షాల ఆధ్వర్యంలో నాయకులు ఆందోళనలు చేస్తున్నారు. ధరలు తగ్గించాలని ఆందోళనలు చేపట్టినప్పటికీ ప్రభుత్వాలు స్పందించడం లేదని వారి విమర్శిస్తున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో సామాన్యులు నిత్యావసర వస్తువులు, కూరగాయలు కొనుగోలు చేసుకోలేని పరిస్థితి నెలకొంది. జిల్లాలో ప్రజలు పెరిగిన ధరల పట్ల అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. ఈ మధ్యకాలంలో ఎక్కువ శాతం మంది శాఖాహార భోజనంపై ఆసక్తి చూపుతున్నారు. మాంసాహారాన్ని అంతగా తినేందుకు ముందుకు రావడం లేదు. ఈ నేపథ్యంలో కూరగాయలు, నిత్యవసర వస్తువుల ధరలు పెరగడంతో శాఖాహారులు సైతం ఇబ్బందులు ఎదుర్కోత తప్పటం లేదు. ప్రభుత్వాలు స్పందించి వెంటనే పెరిగిన ధరలను నియంత్రించాలని పలువురు కోరుతున్నారు. పెరిగిన ధరలను తగ్గించాలని పేద ప్రజలకు న్యాయం చేసేందుకు వారికి అండగా నిలిచేందుకు వామపక్ష పార్టీలు పోరాటానికి సిద్దమవుతున్నాయి. ప్రభుత్వాలపై ఒత్తిడి తెచ్చి ధరలను తగ్గించేందుకు చర్యలు చేపట్టనున్నాయి. ఈ మేరకు కార్యాచరణ ప్రణాళిక రూపొందిస్తున్నాయి.

# ప్రమాదాలకు నిలయంగా ఆర్వోబి




మధిర నియోజకవర్గ కేంద్రం మీదుగా విజయవాడకు వెళ్ళే ప్రధాన రహదారిగా, పట్టణాన్ని రైల్వే లేన్లతో విభజించడం ద్వారా రవాణామార్గంగా ఉన్న మధిర ఆర్వోబి దశాబ్దకాలంగా మరమ్మత్తులకు దూరంగా ఉంది. 2001-02 ఆర్థిక సంవత్సర కాలంలో నాటి తెలుగుదేశం ప్రభుత్వ హాయాంలో నిర్మాణం చేపట్టిన ఈబ్రిడ్జి అప్పటి నూతన నిర్మాణ విధానాలకు అనుగుణంగా చేపట్టడం జరిగింది. దీనిలో బాగంగా బ్రిడ్జి నిర్మాణంలో బాగంగా ఫిల్లర్లకు ఫిల్లర్లకు మధ్య స్లాబ్‌లనను కలిపే ప్రాంతాలలో సివిల్‌వర్క్ ప్రొసీజర్ ప్రకారం కొంతఖాళీలలను ఏర్పాటుచేయడం ద్వారా బ్రిడ్జి నాణ్యతను,జీవితకాలాన్ని పెంచడం దీనిలో బాగంగా ఉంచి నిర్మాణం పూర్తిచేసారు. ఈఖాళీ ప్రదేశాలలో ప్రత్యేకంగా విదేశీపరిజ్ఞానంతో నాడు తయారైన రబ్బర్ మేట్ జాయింట్‌లను అమర్చడం చేసారు. ఈవిధానం అత్యంత ఖర్చుతో కూడుకున్నదే కాక, దేశంలో కొన్ని ప్రాంతాలలో మాత్రమే ఈవిధానాన్ని అవలంభించడం గమనార్హం. కాగా కొంతకాలం తరువాత ఈరబ్బర్‌మేడ్ జాయింట్‌లు నాణ్యతను కోల్పోవడం, అవికాస్తా ముక్కలుగా మారిపోవడంతో బ్రిడ్జిపై స్లాబ్‌ల మధ్య ఖాళీప్రదేశాలలో గుంటలు ఏర్పడడం, నిత్య వందలాదిగా భారీ వాహనాలతో పాటు ఇతర వాహనాలు ప్రయాణాలు సాగిస్తున్న క్రమంలో ఖాళీప్రదేశాలు స్పీడ్‌బ్రేకర్లుగా మారడం, సిమెంట్ పెచ్చులు లేచి వాహనాలు గుంటలు పడి ప్రమాదాలకు నిలయంగా మారడం,పలువురు మృత్యువాతపడడం,అనేకమంది గాయాలపాలైన సంఘటనలున్నాయి. దీనితో పాటు ద్విచక్రవాహనాలు,కార్లు, ఇతర ప్రయాణీకుల వాహనాలు ఈబ్రిడ్జిపై ప్రయాణిస్తున్న క్రమంలో మరమ్మత్తులకు గురవుతుండడడంతో మధిర మీదుగా ప్రయాణం అంటేనే భయాన్ని గుర్తుచేసేలా పరిస్థితి మారిందంటే అతిశయోక్తికాదేమో. చూసేందుకు చిన్నవిగానే కనిపిస్తున్నా వీటి ప్రభావం ప్రాణాలకే ముప్పుగా పరిణమించేవిధంగా ఉండడం గమనించాల్సిన అంశం. ఈపరిస్థితిపై గత ప్రభుత్వ కాలంలో హామీలకే పరిమితమైన నాటి అమాత్యులు, ప్రజాప్రతినిధులు ఈ ఆర్వోబిపై మరమత్తులను చేయించేందుకు ముందుకురాకపోవడంతో ప్రజలు, వాహనదారుల ఇబ్బందులు వర్ణణాతీతంగా మారాయి.

**'డిప్యూటీసిఎం ఆదేశాలకు తాత్సారమే' :**
మధిర ఆర్వోబిపై నెలకొన్న సమస్యపై రాష్ట్రంలో కొత్తగా కాంగ్రెస్‌ప్రభుత్వం ఏర్పడిన తరువాత డిప్యూటీసిఎం హోదాలో స్థానిక ఎమ్మెల్యే మల్లుభట్టివిక్రమార్క నిర్వహించిన సమీక్షసమావేశంలో ఈవిషయమై ఆర్‌ఆండ్‌బి అధికారులకు మరమత్తులపై స్పష్టమైన ఆదేశాలను ఇవ్వడం జరిగింది. కాగా ఈబ్రిడ్జిపై ఉపయోగించిన రబ్బర్‌జాయింట్‌లను అమర్చడం ఖర్చుతో కూడుకున్నది కావడంతో పాటు ప్రత్యేకంగా ఆర్డర్‌చేయాల్సిరావడం, ఇతర అంశాల నేపథ్యంలో ఇందుకు ఆర్‌అండ్‌బి అధికారులు అంచనా నివేదికలకే పరిమితం అయ్యారని సమాచారం. తక్షణమే నిత్యం ప్రజలకు ఈమార్గంమీదుగా ప్రయాణించాలంటేనే నరకప్రాయాన్ని చూపుతున్న బ్రిడ్జిపై అవసరమైన మరమ్మత్తులను చేపట్టాలని అన్నివర్గాలప్రజలు కోరుతున్నారు.



# భవిష్యత్ తరాలకు ఉపయోగపడేలా అభివృద్ధి చేయాలి

**(మొదటి పేజీ తరువాయి..)**

జౌళిశాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. బుధవారం ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్‌లో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పర్యటించి 16వ డివిజన్ శ్రీరాంనగర్ రోడ్‌నెం.13లో రూ.50లక్షలతో చేపట్టిన స్టార్మ్ వాటర్ డ్రైయిన్ నిర్మాణ పనులకు శంకస్థాపన చేశారు. డ్రెయిన్స్ నిర్మాణ సమయంలో సరైన లెవల్స్‌పకడ్బందీగా మెయింటైన్ చేయాలని, ప్రతి చుక్కనీరు ఎక్కడికి వెళ్లాలో అక్కడికే వెళ్లేలా చూడాలని అన్నారు. కార్పొరేటర్లు దగ్గర ఉండి పనిచేయించాలని, నాణ్యతను పరిశీలించాలని మంత్రి తెలిపారు. రోడ్డు నిర్మాణం, విస్తరణల వల్ల ప్రాంతం అభివృద్ధి చెందుతుందని మన భూములకు మంచి ధరలు వస్తాయన్నారు. పట్టణంలో గ్రీనరీ పెంచేందుకు విద్యుత్ తీగలకు దూరంగా మొక్కలు నాటాలని మంత్రి సూచించారు. ప్రజలకు శ్వాస సంబంధిత వ్యాదులు వచ్చే మొక్కలు నాటవద్దని, మంచి మొక్కలు నాటాలని మంత్రి తెలిపారు. వానలు లేని కాలంలో ప్రతి భూమి సాధారణంగా కనిపిస్తుందని, నీటి ప్రవాహక దారులను ఆక్రమించడం వల్ల వరదలు వంటి విపత్కర పరిస్దితుల్లో చాలా ఇబ్బందులకు గురికావాల్సి ఉంటుందన్నారు. అభివృద్ధి పనుల్లో పేదలకు ఎక్కడ అన్యాయం కాకుండా చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు. వెలుగుమట్ల పార్క్ అభివృద్ధి చేస్తామని, ఏవైనా ఆక్రమణలు తొలగించాల్సిన పరిస్థితులలో పేదలకు ఇండ్లు, ఇండ్ల స్థలం మంజూరు చేస్తామని మంత్రి తెలిపారు. విద్యాపరంగా, వైద్యపరంగా అభివృద్ధి పరంగా ఖమ్మంపట్టణాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దే దిశగా అన్ని చర్యలు తీసుకుంటామని దీనికి ప్రజలు సహకరించాలని మంత్రి కోరారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ, స్థానిక కార్పొరేటర్ మేడారపు వెంకటేశ్వర్లు, ఖమ్మం నగర పాలక సంస్థ సహాయ కమీషనర్ సంపత్, పబ్లిక్ హెల్త్ ఇఇ రంజిత్, ఖమ్మం అర్బన్ మండల తహశీల్దార్ సిహెచ్.స్వామి, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ఘాతంతో వ్యక్తి మృతి

**కోదాడ ప్రభాతవార్త:**

పట్టణంలోని పెద్ద చెరువు అలుగు వద్ద చేపల వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు వ్యక్తి మృతి చెందిన ఘటన పట్టణంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బుధవారం మధ్యాహ్నం కోదాడలోని అనంతగిరి రోడ్‌కు చెందిన గుడిమళ్ల సతీష్(32) అనే అతడు చేపలు పట్టటానికి గానూ తన భార్య అపర్ణ, బావమరిది జంపాల భద్రయ్య మరికొందరితో కలిసి అనంతగిరి రోడ్‌లో గల కోదాడ పెద్ద చెరువు వద్దకు వెళ్ళారు. అక్కడ కరెంట్ పోల్ కరెంట్ తీగ తగిలించి మరొక చివర కరెంట్ వైర్ చేతిలో పట్టుకుని చేపలు పట్టే క్రమంలో ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ తగిలి పడిపోగా, అది చూసిన భార్య, బావమరిది భద్రయ్య మరికొందరు కలిసి కోదాడలోని ప్రైవేట్ హాస్పిటల్‌కు తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మధ్యాహ్నం సతీష్ మృతి చెందినట్లు తెలిపారు. మృతుడి భార్య అపర్ణ ఫిర్యాదు మేరకు కోదాడ టౌన్ ఏఎస్ఐ కేపీ చారి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# మల్ రెడ్డి రోశమ్మ మృతి బాధాకరం

**మునగాల ప్రభాతవార్త:**

మండల పరిధిలోని తిమ్మారెడ్డి గూడెం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకుడు మల్ రెడ్డి ప్రతాపరెడ్డి మాతృమూర్తి మాల్ రెడ్డి రోశమ్మ మృతి బాధా కరమని మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని తిమ్మారెడ్డి గూడెం గ్రామంలో ప్రతాప్ రెడ్డి నివాసం నందు మంగళవారం అనారోగ్యంతో మృతి చెందిన రోశమ్మ మృత దేహంపై పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రోశమ్మ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తొగరు రమేష్, రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షుడు సుంకర అజయ్ కుమార్, తాడువాయి సొసైటీ చైర్మన్ తొగరు సీతారాములు, బీఆర్ఎస్ మండల అధికార ప్రతినిధి ఎల్పీ రామయ్య, మండల ఉపాధ్యక్షుడు నాగిరెడ్డి, కట్టా సతీష్, గౌని శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# పెన్షన్ సమస్యల పరిష్కారానికి కృషి

## - సింగరేణి, సీఎంపీఎఫ్

### అధికారుల త్రైపాక్షిక సమావేశం




**కొత్తగూడెం సింగరేణి, సెప్టెంబర్25 – ప్రభాతవార్త:**
రివైజ్డ్ పెన్షన్ క్లయింలను సత్వరమే పరిష్కరించాలని సింగరేణి అధికారులు చేసిన విజ్ఞప్తిపై సీఎంపీఎఫ్ అధికారులు సానుకూలంగా స్పందించారు. బుధవారం సింగరేణి ప్రధాన కార్యాలయంలోని సమావేశ మందిరంలో సంస్థ ఉద్యోగులు, కాంట్రాక్టు కార్మికుల సమస్యల పరిష్కారానికి సీఎంపీఎఫ్ అధికారులతో సింగరేణి యాజమాన్యం, యూనియన్ నాయకులతో త్రైపాక్షిక సమావేశం, పెన్షన్ ఆదాలత్‌ను నిర్వహించారు. ఈ సమావేశంలో సీ-కేర్స్ పోర్టల్ ద్వారా పెన్షన్, వితంతు పెన్షన్ల క్లయింల పరిష్కారాలు, 2023-24 సంవత్సరానికి ఉద్యోగులందరికి సీఎంపీఎఫ్ స్లిప్‌ల పంపిణి, రివైజ్డ్ పెన్షన్ ఆర్డర్ కాపీల పంపిణి, తదితర విషయాలపై చేపట్టిన చర్యలపై ఇరు సంస్థల అధికారులు చర్చించారు. ఈ సమావేశంలో జీఎం (ఫైనాన్స్) ఎం.సుబ్బారావు, జీఎం (పర్సనల్) వెల్ఫేర్, ఆర్‌సీ శామ్యూల్‌సుధాకర్, జీఎం (పర్సనల్) ఐఆర్‌అండ్‌పీఎం కవితానాయుడు, సీఎంపీఎఫ్ఓ అసిస్టెంట్ కమిషనర్ ఎం.కనకమ్మ, గుర్తింపు సంఘం (ఏఐటియుసీ) బ్రాంచ్ కార్యదర్శి ఎస్‌వీ.రమణమూర్తి, ప్రాతినిధ్య సంఘం కార్పొరేట్ ఉపాధ్యక్షుడు ఎస్.పీతాంబరరావు, డీజీఎం(పర్సనల్) రాజేంద్రప్రసాద్, పర్సనల్ మేనేజర్ ముకుంద సత్యనారాయణ, ఫైనాన్స్ మేనేజర్ రాజేశ్వరరావు, సీఎంపీఎఫ్ అధికారులు పి.చిరంజీవి, వెంకటేశ్వర్లు, సులోచన, తదితరులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్‌పై నుండి పడి యువకుడు మృతి

**అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త:**
పామాయిల్ గెలల లోడ్‌తో వెళ్తున్న ట్రాక్టర్ పై నుండి పడి యువకుడు మరణించిన సంఘటన బుధవారం మండలంలో చోటు చేసుకుంది. మండలంలోని పాపిడిగూడెం సమీపంలో ట్రాక్టర్‌పై నుండి ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలం కామయ్యపాలెంకు చెందిన కొత్తపల్లి వెంకటేశ్వరావు(23) చక్రాల కింద పడటంతో అతను అక్కడికక్కడే మరణించాడు. ఎస్ఐ శివరామకృష్ణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి : డీఎస్పీ

**కొత్తగూడెం క్రైం, సెప్టెంబర్ 25 – ప్రభాతవార్త:**
బాలికల కిడ్నాప్ సంఘటన జరిగిందని సమాచారం అందిన వెంటనే కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రెహమాన్, త్రీటౌన్ ఇన్‌స్పెక్టర్ శివప్రసాద్, వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ కరుణాకర్‌లతో కలిసి సంఘటనా స్థలానికి చేరుకున్నారు. కాసేపటికే మున్సిపల్ ఏఈ రాము తమ పిల్లలు తమ కుటుంబ స్నేహితుల ఇంట్లో ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. దీంతో కథ సుఖాంతమైంది. ఈ సంఘటన ఒక గుణపాఠం కావడంతో ఆ ప్రాంత వాసులందరికీ తమ బస్తీలో సీసీ కెమేరాలు అమర్చుకోవాలని ఈ సందర్భంగా డీఎస్పీ కౌన్సిలింగ్ ఇచ్చారు.

# డ్రగ్స్ నియంత్రణపై అవగాహన




## - పాల్గొన్న త్రీటౌన్ సీఐ శివప్రసాద్

**కొత్తగూడెం క్రైం, సెప్టెంబర్ 25 – ప్రభాతవార్త:**
జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు, డీఎస్పీ అబ్దుల్ రెహమాన్‌ల ఆదేశాల మేరకు త్రీటౌన్ సీఐ శివప్రసాద్ ఆధ్వర్యంలో కొత్తగూడెం త్రీటౌన్ పరిధిలోని రైల్వే స్టేషన్ ఆవరణలో బుధవారం ఆటో డ్రైవర్లకు డ్రగ్స్ నియంత్రణపై అవగాహన కల్పించారు. ప్రతీ ఒక్కరూ మత్తుకు బానిసలు కాకుండా వారిని నమ్ముకున్న కుటుంబాలు రోడ్డున పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. గంజాయికి సంబంధించిన సమాచారం ఎవరికైనా తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని అన్నారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు.
ఈ కార్యక్రమంలో ఏఎస్సై రఘు, సిబ్బంది హీమాలాల్, వెంకట్, నాగరాజు, కృష్ణమూర్తి పాల్గొన్నారు.

# ఇసుక ట్రాక్టర్లపై పోలీసులు కేసు నమోదు




**చంద్రుగొండ, సెప్టెంబర్ 25 – ప్రభాతవార్త:**
ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్లను పోలీసులు పట్టుకొని కేసు నమోదు చేసిన ఘటన మండల పరిదిలోని చోటుచేసుకుంది. చంద్రుగొండ ఎస్సై స్వప్న తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి... మంగళవారం రాత్రి అయ్యన్నపాలెం గ్రామ శివారు జాతీయ రహదారిపై ఎస్సై స్వప్న తన సిబ్బందితో కలిసి వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా సీతాయిగూడెం ఎదుళ్లవాగు నుంచి రెండు ట్రాక్టర్లు ఇసుక లోడుతో వచ్చాయి. వాటికి ఎలాంటి అనుమతులు లేకపోవడంతో వెంటనే రెండు ట్రాక్టర్లను పోలీస్ స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుక, మట్టి, తోలకాలు ఎవరు చేపట్టిన అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌సీ ఆదినారాయణ, కానిస్టేబుళ్లు హైమద్ మియా, రాంబాబు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు



## మణుగూరులో గంజాయి పట్టివేత

### - నలుగురు వ్యక్తులు అరెస్ట్

**మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 25 :**
గంజాయి రవాణా చేస్తున్న నలుగురు వ్యక్తులను మణుగూరులో పట్టుకొని వారి వద్ద నుంచి 12కేజీల గంజాయి రెండు ద్విచక్రవాహనాలు స్వాధినం చేసుకున్నట్లు ఖమ్మం ఎక్సైజ్ ఎస్‌టీఎఫ్ పోలీసులు బుధవారం తెలిపారు. మహబూబాబాద్, జనగామ ప్రాంతాలకు చెందిన నలుగురు యువకులు ఒరిస్సాలో 12.82కిలోల గంజాయిని కొనుగోలుచేసి రెండు బైక్‌లపై తీసుకొని వస్తున్న క్రమంలో మణుగూరు హనుమాన్‌టెంపుల్ వద్ద ఖమ్మం ఎక్సైజ్ ఎస్‌టీఎఫ్ పోలీసులు పట్టుకున్నారు. జనగామకు చెందిన రేగు సంపత్, నందమాల లవ్‌కుమార్, మహబూబాబాద్‌కుచెందిన బందేల్ సాయికుమార్, గోడ వంశీలను అరెస్ట్ చేసివారి వద్ద నుంచి గంజాయిని, రెండు బైకులను, 4సెల్‌ఫోన్లు స్వాధీనంచేసుకున్నట్లు మరో వ్యక్తి జానీ పరారైనట్లు ఏఈఎస్ తిరుపతి తెలిపారు. ఈ సమావేశంలో ఎస్‌టీఎఫ్ సీఐ సుంకరి రమేష్, హెడ్‌కానిస్టేబుల్ ఎండీ.ఆరీఫ్, కానిస్టేబుల్స్ సుధీర్, హనుమంతరావు, వెంకటేష్, హరీష్, విజయ్‌లు ఉన్నారు.


## తాతా తండ్రుల ఆశయాలకనుగుణంగా పేదలకు సేవలు

### - పుట్టుకతోనే సామాజిక సేవలు అలవర్చుకున్నాం

**క్రైం ఖమ్మం సెప్టెంబర్ 25, ప్రభాతవార్త :**



తాతా తండ్రుల ఆశయాలకనుగుణంగా పేదలకు సేవలు చేపడుతూ పుట్టుకతోనే సామాజిక సేవలు అలవర్చుకున్నామని వివిసి ట్రస్ట్ ఛైర్మన్, వివిసి, వీఆర్ సంస్థల అధినేత వంకాయలపాటి రాజేంద్రప్రసాద్ (వివిసి రాజా) అన్నారు. బుధవారం నగరంలోని వైరారోడ్ నందు వివిసి, బివికె ట్రస్టు లు సంయుక్తంగా ఏర్పాటుచేసిన జివికె జనరిక్ ఔషద వ్యాపార దుకాణాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివంగత వంకాయలపాటి శ్రీరామయ్య, వంకాయలపాటి శ్రీవీరయ్యచౌదరి స్పూర్తితో ప్రతిరూపంగా స్థాపించిన ఈ ట్రస్టు ద్వారా పెద్దఎత్తున స్వచ్ఛద సేవా కార్యక్రమాలు చేపట్టి సామాజిక సేవలో ముందు వరసలో ఉన్నామని రానున్న రోజుల్లో మరింత సేవా కార్యక్రమాల్ని ప్రజల్లోకి తీసుకువెళ్తామన్నారు. తాము సంపాదించిన మొత్తంలో వైద్యానికే సగం ఖర్చు పెడుతున్నామని తమ ట్రస్టును వివికె ట్రస్టు సంప్రదించిన వెంటనే వివిసి ద్వారా వివికె ఔషద మందుల దుకాణాన్ని స్థాపించామన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి, బివికె ట్రస్టు కార్యదర్శి నున్న నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రతినెల బివికె విజ్ఞానకేంద్రంలో పేద ప్రజలకు ఉచితంగా మందులు తక్కువ ధరకు వైద్య పరిక్షలు చేస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో వివిసి ట్రస్టు డైరెక్టర్ వంకాయలపాటి ద్రౌపది, బివికె ట్రస్టు ప్రతినిధలు, వి.విక్రమ్, వై. శ్రీనివాసరావు కూడా పాల్గొన్నారు.




## నర్సాపురం గ్రామంలో పోషకాహార మాసోత్సవాలు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :




దుమ్ముగూడెం మండల ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో నర్సాపురం గ్రామంలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రం వద్ద బుధవారం పోషకాహార మాసోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఐసీడీఎస్ సీడీపీవో నవ్యశ్రీ ఈ సందర్భంగా మాట్లాడుతూ .. గర్భిణీలు, బాలింతలు పౌష్టికాహారాన్ని తీసుకోవాలని, వారు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. అనంతరం సామూహిక సీమంతాలు, అక్షరాభ్యాస కార్యక్రమాలు నిర్వహించారు. అంగన్‌వాడీ కేంద్రంలో పండ్ల మొక్కలు, కూరగాయల మొక్కలను సిబ్బంది నాటారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి యాకూబ్, నర్సాపురం సెక్టార్ పరిధిలోని అంగన్‌వాడీ టీచర్‌లు, ఆయాలు, గర్భిణీ స్త్రీలు, బాలింతలు, తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛతహి సేవా కార్యక్రమంలో వైద్య పరీక్షలు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



స్వచ్ఛతహీ కార్యక్రమంలో భాగంగా దుమ్ముగూడెం మండలంలో ఉన్న దుమ్ముగూడెం, పర్ణశాల, నర్సాపురం పీహెచ్‌సీలలో గ్రామపంచాయతీలో పనిచేస్తున్న కార్మికులకు మల్టీపర్పస్ వర్కర్‌లకు వైద్యశిబిరాలు నిర్వహించారు. పర్ణశాల పీహెచ్‌సీలో జరిగిన వైద్యశిబిరాన్ని భద్రాచలం శాసనసభ్యుడు డా.తెల్లం వెంకట్రావు సందర్శించి వైద్యశిబిరాన్ని పరిశీలించారు. దుమ్ముగూడెం పీహెచ్‌సీలో జరుగుతున్న వైద్యశిబిరాన్ని డిప్యూటీ డీఎం అండ్ హెచ్‌వో డా.చైతన్య సందర్శించి సిబ్బందికి పలు సూచనలు, సలహాలను ఇచ్చారు. నర్సాపురం పీహెచ్‌సీ పరిధిలో ఉన్న పలు గ్రామపంచాయతీల సిబ్బందికి వైద్యపరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డా.రేణుకారెడ్డి, డా.పుల్లారెడ్డి, డా.సుభాష్, వైద్యఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నూతన మండల విద్యాశాఖ అధికారిగా ఏదు సింహరాజు

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:



విద్యాశాఖ బదిలీల్లో భాగంగా బూర్గంపహాడ్ మండలం నూతన విద్యాశాఖ అధికారిగా ఏదు సింహరాజు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం నాగినేని ప్రోలు జడ్పీహెచ్ ఎస్ ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న ఈయన ఎఫ్ఏసి మండల విద్యాశాఖ అధికారిగా అదనపు బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు ఇక్కడ విధులు నిర్వహించి సమ్మయ్య బదిలీపై వెళ్లారు. సిబ్బంది ఆయనకు పుష్పగుచ్చం అందించి ఘన స్వాగతం పలికారు.

## పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్య వంతమైన సమాజాన్ని నిర్మించుకోవాలి

### -ఎంపీడీవో జమాల్ రెడ్డి

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:




బూర్గంపహాడ్ మండల పరిధిలో గల సారపాక పట్టణంలో స్వచ్ఛతాహీ సేవ కార్యక్రమంలో భాగంగా గల సారపాక పట్టణంలో స్వచ్ఛతాహీ సేవ కార్యక్రమంలో భాగంగా బుధవారం ఐటీసీ వావ్ సంస్థ(ఈశ్రీ-ఫౌండేషన్) ఆధ్వర్యంలో విద్యార్థులతో ప్లాస్టిక్‌పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని మసీద్ రోడ్డు నుంచి సెంటర్ వరకు విద్యార్థులతో ప్లాస్టిక్ ఫ్రీ సమాజంపై ప్లకార్డులతో ర్యాలీ నిర్వహించి, అనంతరం మానహారం నిర్వహించి, అధికారులు, విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బూర్గంపహాడ్ మండల ఎంపీడీవో పాల్గొని మాట్లాడుతూ.. పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్య వంతమైన సమాజాన్ని నిర్మించుకోవాలని ఆయన అన్నారు. స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా ఈనెల 17 నుండి అక్టోబర్ 1 తేదీ వరకు నిర్వహిస్తున్న వివిధ కార్యక్రమాలలో భాగంగా బుధవారం ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని ఆయన అన్నారు. స్థానిక బస్ షెల్టర్ వద్ద మానవహారంగా నిలచి పరిసరాలు, వ్యక్తిగత పరిశుభ్రత అవశ్యకతపై నినాదాలు చేశారు. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంతోని అభివృద్ధి సాధ్యమని, ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రతలో భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా ఎంపీడీవో జమాల్ రెడ్డి తెలిపారు. చెత్తా చెదారాలను వీధుల్లో వేయకుండా పారిశుద్ధ్య కార్మికులకు అందించాలని, అపరి శుభ్రత వలన రోగాల బారిన పడాల్సి వస్తుందన్నారు. ఇళ్లలోని తడి పొడి చెత్తలను వేరువేరుగా చేసి గ్రామ పంచాయతీ సిబ్బందికి అందించాలన్నారు. పర్యావరణానికి పెను ముప్పుగా మారిన ప్లాస్టిక్ నివారణకు ప్రత్యామ్నాయాలను వినియోగించుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐటీసీ అడ్మిన్ మేనేజర్ చెంగల్ రావు, ఐటీసీ వావ్ సంస్థ బాధ్యులు రమ్య, సౌజన్య, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి నివారణ పట్ల అవగాహన

### -అవగాహన కల్పించిన ఎస్సైలు

భద్రాచలం క్రైం,ప్రభాతవార్త:




డ్రగ్స్ నివారణపై జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, ఏఎస్పీ అంకిత్ కుమార్ సంఖ్వార్‌ల ఆదేశానుసారం ఎస్ఐలు విజయ లక్ష్మి, పీవీఎన్ రావుల ఆధ్వర్యంలో డ్రగ్స్ నివారణ కొరకు బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐలు మాట్లాడుతూ.. యువత డ్రగ్స్ బారిన పడి వాటికి బానిసలుగా మారి, వాటి కోసం దొంగతనాలకు పాలపడుతున్నారని, యువత మత్తు పదార్థాలకు బానిస కాకుండా వారిని నమ్ముకున్న కుటుంబాలు రోడ్డున పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ప్రతి ఒక్కరూ తమ పిల్లల ప్రవర్తనను పర్యవేక్షించాలని కోరారు. గంజాయికి సంబంధించిన సమాచారం ఎవరికైనా తెలిసినట్లయితే వెంటనే పోలీసువారికి సమాచారం ఇవ్వగలరని అన్నారు. సమాచారం తెలిపిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని తెలిపారు. కానిస్టేబుళ్లు కందుల ప్రసాద్, రవి, ప్రసాద్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## నూతన విద్యాధికారినికి అభినందనలు: యుటిఎఫ్

భద్రాచలం టౌన్,ప్రభాతవార్త:

భద్రాచలం మండలం నూతన ఎంఈఓగా బాధ్యతలు స్వీకరించబోతున్న గర్ల్స్ హై స్కూల్ భద్రాచలం ప్రధానోపాధ్యాయురాలు తోటమల్ల రమని భద్రాచలం టీఎస్ యుటిఎఫ్ మండల కమిటీ మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎస్.విజయ్‌కుమార్, మండల అధ్యక్షులు ఎం.రమేష్ చంద్, మండల సహ అధ్యక్షులు ఎస్.ఆశాలత, సీనియర్ నాయకులు రాజా శ్రీనివాస్, మండల కార్యదర్శి కె.పుష్పలత, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గీత కార్మికులకు శిక్షణ కార్యక్రమం

### శిక్షణా కార్మికులను పరిశీలించిన ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



గీత కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కాటమయ్య రక్షా కవచ్ శిక్షణ కార్యక్రమం దుమ్ముగూడెం మండలంలో బుధవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భద్రాచలం ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు పాల్గొని పరిశీలించారు. ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిపార్టుమెంట్ ఆధ్వర్యంలో నల్లబెల్లి గ్రామంలో చేపట్టిన గీత కార్మికుల శిక్షణ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడుతూ .. గీత కార్మికులను ఆపద నుంచి ఆదుకోవడానికి ఐఐటీ నిపుణులతో తయారు చేయించిన కాటమయ్య రక్షణ కవచం (మోకులు) సేఫ్టీ కిట్‌లను అందిస్తుందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా సేఫ్టీ కిట్‌లను అందించారు. ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకుని ప్రమాదాలు చోటుచేసుకోకుండా జాగ్రత్తలు పాటించుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు గీతకార్మికులతో పాటు మాజీ జడ్పీటీసీ తెల్లం సీతమ్మ, కాంగ్రెస్ నాయకులు లంకా శ్రీనివాసరావు, మట్టా శివాజీ, పిలకా వెంకటరమణారెడ్డి, సోడి చంటిబాబు, తదితరులు పాల్గొన్నారు.

## కన్నులపండువగా రామయ్య కళ్యాణం

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్థపు బిందెలో మంగళవాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు ముందుగా శ్రీస్వామి వారి సహస్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహాత్మ్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోక్త్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణిక, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరించిపోయారు. వేదపండితుల మంత్రోచ్ఛరణలకు తన్మయత్వంతో పులకరించిపోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.

## పూసుగుప్ప బేస్‌క్యాంపుపై మావోయిస్టుల మెరుపుదాడి

### -తిప్పికొట్టిన భద్రతా బలగాలు

చర్ల, ప్రభాతవార్త :

తెలంగాణ, ఛత్తీస్‌ఘడ్ సరిహద్దులోని మావోయిస్టు ప్రభావిత ప్రాంతమైన పూసుగుప్ప బేస్‌క్యాంపుపై బుధవారం రాత్రి మావోయిస్టులు దాడికి దాగారు. మావోయిస్టుల 20వ వార్షికోత్సవం నేపథ్యంలో ఎటువంటి అఘాయిత్యాలకు పాల్పడవచ్చన్న నిఘా వర్గాల హెచ్చరికల నేపథ్యంలో నిత్యం కూంబింగ్ చేస్తూ బేస్‌క్యాంపు భద్రతపై ఉన్నతాధికారులు అనునిత్యం అప్రమత్తంగా ఉండాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ క్రమంలోనే బేస్‌క్యాంపుపై దాడి చేయడం గమనార్హం. మావోయిస్టుల దాడిని భద్రతా బలగాలు ధీటుగా ఎదుర్కోవడంతో ఎటువంటి నష్టం జరగలేదు. ఈ విషయమై పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.

## ఎంఈవోగా బాధ్యతలు స్వీకరించిన ఎం.సత్యనారాయణ

**చంద్రుగొండ, సెప్టెంబర్ 25 - ప్రభాతవార్త:**



చంద్రుగొండ మండల విద్యాశాఖ అధికారిగా మహంకాళి సత్యనారాయణ బాధ్యతలు స్వీకరించారు. బుధవారం మండల విద్యా వనరుల కేంద్రంలో సత్యనారాయణ బాద్యతలు స్వీకరించారు. మహంకాళి సత్యనారాయణ రేపల్లెవాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్ఎంగా విధులు నిర్వహిస్తూ ఎఫ్ఏసీ ఎంఈవోగా అదనపు బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం ఇక్కడ ఎంఈవోగా పనిచేస్తున్న ఎంఈవో సత్తెనపల్లి సత్యనారాయణ ఖమ్మం జిల్లా పెనుబల్లి మండలం ఎంఈవోగా బాధ్యతలు స్వీకరించారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎంఈవో సత్యనారాయణను పలు ఉపాధ్యాయ సంఘాల నాయకులు, వివిధ పాఠశాలల హెచ్ఎంలు, శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రజలు సనాతన ధర్మాన్ని రక్షించాలి

**కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 25 - ప్రభాతవార్త:**



పట్టణ ప్రజలు సనాతన ధర్మాన్ని రక్షించాలని వక్తలు పిలుపునిచ్చారు. పట్టణంలోని అన్ని ధర్మ సంస్థలు రైటర్‌బస్తీ విఘ్నేశ్వర స్వామి దేవాలయంలో సమావేశమై కలియుగ దైవమైనటువంటి వెంకటేశ్వర స్వామికి అపరాదం జరిగిందని, ఏకవాక్య తీర్మానం చేశారు. శనివారం హిందూ సంస్థలందర భజరంగ్‌దళ్ అన్ని దేవాలయాల ధర్మకర్తలు, పూజారులు శాస్రేత్తయ పద్దతులు పౌరోహితులు అయ్యప్ప భక్తులు అందరూ కూడా గణేష్ టెంపుల్ నుంచి అంటే ఎంజీరోడ్‌లో ఉన్న గణేష్ టెంపుల్ నుంచి విద్యానగర్ కాలనీలో ఉన్నటువంటి కల్యాణ వెంకటేశ్వర స్వామి దగ్గరికి ర్యాలీగా వెళ్లారు. అనంతరం ఎమ్మెల్యేకు, ఆర్డీవోకు వినతి పత్రం ఇచ్చారు.

## స్కానింగ్ సెంటర్లు, ప్రైవేట్ ఆస్పత్రుల తనిఖీ

**కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 25 - ప్రభాతవార్త:**



జిల్లాలోని భద్రాచలం పట్టణంలో ఉన్న ప్రైవేట్ స్కానింగ్ సెంటర్లు, ఆస్పత్రులను ప్రోగ్రాం అధికారి ఆర్‌పీ చైతన్య, డిప్యూటీ డీఎంహెచ్‌వో ఆధ్వర్యంలో స్కానింగ్ సెంటర్లు, ఆస్పత్రులను బుధవారం తనిఖీ చేశారు. ఆస్పత్రులు అనుమతులు లేకుండా నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. స్కానింగ్ సెంటర్లలో లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తే సహించబోమని అన్నారు. స్కానింగ్ పరీక్షలకు సంబంధించిన రికార్డులు సక్రమంగా నిర్వహించాలని అన్నారు. డిప్యూటీ డెమో ఫయాజుద్దీన్ ఉన్నారు.

## ఎంసీహెచ్‌ను సందర్శించిన బీఆర్ఎస్ నేతలు

**కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 25 - ప్రభాతవార్త:**

జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు రేగా కాంతారావు పిలుపులో భాగంగా స్థానిక రామవరంలోని మాతాశిశు ఆరోగ్య కేంద్రాన్ని బీఆర్ఎస్‌నేతలు సందర్శించారు. హాస్పిటల్ మొత్తం సమస్యలతో నిండిపోయిందని, వైద్యుల కొరత వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, కేవలం ఇద్దరు డాక్టర్లు తోటి ఇంత పెద్ద హాస్పిటల్ నడిపిస్తున్నారని, మందుల కొరత తీవ్రంగా ఉందని అన్నారు. ప్రభుత్వం స్పందించి వెంటనే అన్ని వసతులు కల్పించాలని,వైద్యులను నియమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంకుబాపన అనుదీప్, బదావత్ వాంతి, రాసూరి శంకర్, జయరాజు, నవతన్, కలకోటి ఐలయ్య, బాచి తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ నివారణపై అవగాహన సదస్సులు

**జూలూరుపాడు, సెప్టెంబర్ 25 - ప్రభాతవార్త:**



డ్రగ్స్ నివారణపై బుధవారం మండలంలో పలుచోట్ల జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు ఆదేశాల మేరకు స్తానిక పోలీసులు అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భగా ఎస్సై రాణా ప్రతాప్ మాట్లాడుతూ... యువత మత్తుపదార్థాలకుద దూరంగా ఉండాలని పేర్కొన్నారు. మత్తు పదార్థాలకు బానిసలు అయితే యువత భవిష్యత్తు అంధకారం అవుతుందని అన్నారు. మత్తు పదార్థాలు గంజాయి డ్రగ్స్ అమ్మేవారు కానీ సరఫరా చేసే వారి సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు తెలియజేయాలని, డ్రగ్స్ నివారణకు ప్రతీ ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెచ్‌సీ శ్రీనివాస్‌రెడ్డి, బ్లూకోల్ట్‌సిబ్బంది వెంకట్, సురేష్, కుటుంబరావులు పాల్గొన్నారు.

## సింగరేణి-సీఎంపీఎఫ్ అధికారుల త్రైపాక్షిక సమావేశం

**కొత్తగూడెం, సెప్టెంబర్ 25 - ప్రభాతవార్త:**




సింగరేణి ప్రధాన కార్యాలయం వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో శనివారం సింగరేణి ఉద్యోగులు, కాంట్రాక్టు కార్మికుల సమస్యలపై సీఎంపీఎఫ్ అధికారులతో సింగరేణి యాజమాన్యం, యూనియన్ నాయకులు త్రైపాక్షిక సమావేశం, పెన్షన్ అదాలత్ నిర్వహించారు. ఈ త్రైపాక్షిక సమావేశంలో సీ కెరీర్స్ పోర్టల్ ద్వారా సింగరేణి ఉద్యోగులు, కాంట్రాక్టు కార్మికులకు సంబంధించిన సీఎంపీఎఫ్, పెన్షన్, వితంతు పెన్షన్ క్లైముల పరిష్కారం, 2023-24 సంవత్సరానికి ఉద్యోగులందరికీ సీఎంపీఎఫ్ స్లిప్‌ల పంపిణీ, రివైజ్డ్ పెన్షన్ ఆర్డర్ కాపీల పంపిణీ, విషయాలపై తీసుకున్న చర్యల గురించి ఇరు వర్గాల అధికారులు చర్చించడం జరిగింది. ఈ సమావేశంలో జీఎంలు సుబ్బారావు, సామ్యూల్ సుధాకర్, కవితా నాయుడు, కనకమ్మ, గుర్తింపు సంఘం నుంచి ఎస్‌వీ రమణమూర్తి, పీతాంబరరావు, రాజేంద్ర ప్రసాద్, ముకుంద సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు చట్టాలపై అవగాహన

**కొత్తగూడెం క్రైం, సెప్టెంబర్ 25 - ప్రభాతవార్త:**

కొత్తగూడెం టూటౌన్ సీఐ రమేష్‌కుమార్ ఆధ్వర్యంలో రామవరం, గరీబ్‌పేట్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం విద్యార్థులు చట్టాలపై అవగాహన కల్పించారు. డ్రగ్స్ నియంత్రణ గురించి వివరించారు. పదార్థాలకు బానిసలు కావొద్దని, దీనివల్ల తమ జీవితాలతో పాటు ఆరోగ్యం పాడవుతుందని అన్నారు. సైబర్ నేరాల గురించి, నూతన చట్టాలపై అవగాహన కల్పించారు.

## గౌడన్నలకు కాటమయ్య సేఫ్టీమోకుల శిక్షణ కార్యక్రమం

**ఆళ్ళపల్లి సెప్టెంబర్25 ప్రభాతవార్త:**

తెలంగాణ ప్రభుత్వం కాటమయ్య రక్షణ కవచం పేరుతో సేఫ్టీ మోకుల పంపిణీ భాగంలో శ్రీకారం చుట్టింది దానిభాగంగాబుదవారం మండలకేంద్రంలో మర్కోడు గ్రామంలో గుండాల ఆళ్ళపల్లి మర్కోడు గ్రామాల గౌడన్నలకు జిల్లా బీసి వెల్ఫేర్‌అధికారి ఇందిరా ఆధ్వర్యంలో సీనియర్ అసిస్టెంట్ మానస జూనియర్ అసిస్టెంట్ నాగనంద్ బెల్లంకొండ వెంకటేశ్వర్లు మెదటగా ఎల్లమ్మతల్లి గుడి సన్నిదానంలో మొక్కలు నాటి ఎల్లమ్మ తల్లికి పూజలు నిర్వహించి కాటమయ్య సేఫ్టీమోకుల శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.అనంతరం వారు మాట్లాడుతూ గౌడన్న తాటిచెట్టు ఎక్కుతున్నప్పుడు పట్టుతప్పిన కిందపడకుండా ఉండెందుకు ప్రత్యేకంగా సేఫ్టీమోకుల పంపీణీ చేసెందుకు రాష్ట్రప్రభుత్వం శ్రీకారం చుట్టడానికి సిద్దమైనదని కల్లు గీత కార్మికుల కులదైవమైన కాటమయ్య పేరిట కాటమయ్య రక్షణ కవచం సేఫ్టీమోకుఅనిపెరుపెట్టారని వారన్నారు.కాటమయ్య రక్షణ కవచం పేరిట 6 పరికరాలతో కిట్టు తయారు చేసిందని ప్రతి తాటి చెట్టు ఎక్కే గౌడన్న ఈ రక్షణ కిట్టుతో శిక్షణ తీసుకోని సేఫ్టీమోకును తప్పనిసరివాడాలని వారు అన్నారు. ఆప్కారి హెడ్ కానిస్టేబుల్ యాకూబ్ పాషా, నరేష్ గౌసంఘ పెద్దలు తాళ్ళపల్లి వెంకన్న, కాసబోయిన వెంకటేశ్వర్లు వగలబోయిన సతీష్ గౌడసంఘ యూత్ తదితరులు పాల్గోన్నారు.




## మున్సిపల్ కార్యాలయంలో వైద్య శిబిరం

**కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 25 - ప్రభాతవార్త:**



స్వచ్ఛతాహీ సేవా 2024ని పురస్కరించుకొని పారిశుధ్య కార్మికులకు మెడికల్ క్యాంపు నిర్వహించారు. వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేసి వైద్యులు వారికి సరిపడా మందులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని మున్సిపల్ కమిషనర్ శేషాంజన్ స్వామి ప్రారంభించి తరచుగా హెల్త్ చెకప్ చేయించుకొని మీరు ఆరోగ్యంగా ఉంటూ పట్టణ ప్రజలను కూడా ఆరోగ్యంగా ఉండే విధంగా చూసుకోవాలని చెప్పారు. కౌన్సిలర్లు, డాక్టర్లు, ఆశా వర్కర్లు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు వీరభద్ర చారి, అశోక్ జవాన్లు, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

## గుడివాడ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి జలగం ప్రసాదరావు

**కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 25 - ప్రభాతవార్త:**



బడుగు, బలహీన వర్గాల నాయకుడు, సింగరేణి కారఇ్మక నాయకుడు గుడివాడ రామలక్ష్మణులు ఇటీవల అనారోగ్యంతో చనరిపోయారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ మంత్రి జలగం ప్రసాదరావు బుధవారం కొత్తగూడెంలోని ఆయన నివాసాన్ని సందర్శించి రామలక్ష్మణులు చిత్రపటానికి పూలమాల వేసి నివాలులర్పించారు. ఆయన కుమారులు గుడివాడ వేణు, ఆదినారాయణ, రాజులకు సానుభూతి తెలిపారు. మీకు ఎలాంటి కష్టం వచ్చినా అండగా మేముంటామని అన్నారు. ఆయన మరణం బలహీన వర్గాలకు, కార్మిక లోకానికి తీరని లోటని అన్నారరు. జలగం కుటుంబంతో ఆయనకు వ్యక్తిగత అనుభందం ఉండేదని గురునత చేశారు. ఆయన వెంట గెర్షోమ్, రవి, భాస్కర్‌లు ఉన్నారు.

## ఎటువంటి షరతులు లేకుండా కాంట్రాక్టు కార్మికులకు బోనస్ చెల్లించాలి

**కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 25 - ప్రభాతవార్త:**

కాంట్రాక్టు కార్మికులకు సింగరేణి యాజమాన్యం ఎలాంటి షరతులు లేకుండా రూ.5 వేలు బోనస్ చెల్లించాలని ఇఫ్టూ రాష్ట్ర కార్యదర్శి పెద్దబోయిన సతీష్ అన్నారు. బంగ్లోస్, రైటర్‌బస్తీ, బాబూక్యాంప్ తదితర కార్మికుల మస్టర్ అడ్డాల వదనద టీ మీటింగ్ నిర్వహించారు. సింగరేణిలో 20 సంవత్సరాల నుంచి 30 వేల మంది కాంట్రాక్టు కార్మికులు 56 డిపార్ట్‌మెంట్‌లలో పనిచేస్తున్నారని, కారఇ్మక సంఘాల ఆందోళన ఫలితంగా కాంట్రాక్టు కార్మికులకు వంద సంవత్సరాల చరిత్ర ఉన్న సింగరేణిలో మొదటిసారి లాభాల్లో రూ.5 వేలు వాటా ప్రకటించడం సంతోషంగా ఉందని అన్నారు. కార్మికుల మస్టర్ ద్వారా కాకుండా ఎటువంటి షరతులు లేకుండా సింగరేణిలోని అన్ని విభాగాల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు కారఇ్మకులకు ఈపీఎఫ్, సీఎంపీఎఫ్ కలిగి ఉన్న కార్మికులకు లాభాల్లో వాటా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో శంకర్, సుజాత, సురేష్, శారద, ఆదిలక్ష్మీ, మణమ్మ, మల్లేష్, రాధ, కృష్ణ, పుష్పరాజ్, నరసింహా, రాజు తదితరులు పాల్గొన్నారు.

# పాల్వంచ ప్రభుత్వ ఆస్పత్రిని సందర్శించిన కలెక్టర్

పాల్వంచ, సెప్టెంబర్ 25 - ప్రభాతవార్త:





పాల్వంచ ప్రభుత్వ ఆస్పత్రిని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆకస్మిక తనిఖీ చేశారు. ప్రభుత్వ వైద్యశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. వైద్యశాలలోని ప్రతీ వార్డును క్షుణ్ణంగా పరిశీలించి అక్కడి రోగులతో వారికి వైద్య సేవలు ఎలా అందుతున్నాయో అడిగి తెలుసుకున్నారు. అంతే కాకుండా వైద్యశాలలో ఉన్నటువంటి సమస్యలపై ఇక్కడి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అక్కడి పారిశుధ్య కార్మికులతో మాట్లాడారు. రోగులను పలకరించి వారికి కావాల్సిన వైద్యుల వద్దకు చేరే విధంగా వారికి కావాల్సిన సహాయ సహకారాలు మీవంతు అందిస్తూ వచ్చే రోగుల పట్ల గౌరవంగా మలుచుకోవాలని కలెక్టర్ సూచించారు.

# జాతీయ స్థాయి కరాటే పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

పాల్వంచ టౌన్, సెప్టెంబర్ 25 - ప్రభాతవార్త:



పాల్వంచ పట్టణ పరిధి కాంట్రాక్టర్స్ కాలనీలోని శ్రీచైతన్య పాఠశాల విద్యార్థులు ఈ నెల 22 ఆదివారం హైదరాబాద్‌లో కోట్ల విజయ భాస్కర్‌రెడ్డి స్టేడియంలో జరిగిన జాతీయ స్థాయి కరాటే పోటీల్లో పాల్గొని ప్రతిభ చాటారు. పాఠశాల విద్యార్థులు కార్తీక్, రోష్నీ, దను శ్రీ, కటా విభాగంలో గోల్డ్ మెడల్స్, హేమ రుద్రిక, భవిష్య సింధు, లక్ష్మీధర్‌లు సిల్వర్ మెడల్స్, నిహాల్, ఉద్వితలు బ్రాంజ్ మెడల్స్ సాధించి రికార్డు సృష్టించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విజయం సాధించిన విద్యార్థులను చైర్మన్ శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, ఏజీఎం జయప్రకాష్, హైస్కూల్ కో ఆర్డినేటర్ వెంకట్, ప్రిన్సిపాల్ రమ్య, ప్రైమరీ ఇంచార్జి స్వర్ణలత, కరాటే మాస్టర్ పవన్‌రెడ్డి, విజయం సాధించిన విద్యార్థులను, పాఠశాల సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు.

# రేగళ్ల పీహెచ్‌సీలో వైద్య శిబిరం

లక్ష్మీదేవిపల్లి, సెప్టెంబర్ 25 - ప్రభాతవార్త:

స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమం 2024లో భాగంగా మండలంలోని రేగళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఎంపీడీవో చలపతిరావు పాల్గొని వైద్య శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. ప్రస్తుత వర్షాకాలం సీజన్‌లో ప్రజలు అంటువ్యాధుల బారిన పడకుండా ఉండేందుకు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత కూడా ఎంతో అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో శ్రీనివాసరావు, వైద్యాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం వర్ధంతి

పాల్వంచ టౌన్, సెప్టెంబర్ 25 - ప్రభాతవార్త:



పాల్వంచలో గాన గంధర్వుడు ఎస్‌పీ బాలసుబ్రహ్మణ్యం సందర్భంగా ఖాసీం మెగా ఫ్యాన్స్ అధ్యక్షుడు, గాయకుడు ఆధ్వర్యంలో బాలు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బాలు లేకపోయినా ఆయన పాడిన ఎన్నో వేల పాటలు మన ముందు ఇంకా సజీవంగానే మిగిలి ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర నాట్యకళామండలి అధ్యక్షుడుభాష, రహీం, మౌలా, మీరా, జానీ, సిద్దు, రసూల్ పాల్గొన్నారు.

# తోగ్గూడెం వాటర్‌గ్రిడ్‌లో వైద్య శిబిరం

పాల్వంచ టౌన్, సెప్టెంబర్ 25 - ప్రభాతవార్త:




మండలంలోని తోగ్గూడెం వాటర్ గ్రిడ్‌లో స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమంలో భాగంగా బుధవారం సంఘమిత్ర సురక్ష శిబిరాన్ని ఎంపీడీవో విజయ భాస్కర్‌రెడ్డి, ఈఈ తిరుమలేష్‌లు పరిశీలించారు. గ్రామంలో అందరూ ఆరోగ్యంగా ఉండేలా పనిచేస్తున్న మల్టీ పర్పస్ వర్కర్లు ఆరోగ్యంగా చాలా ప్రధానమైందని, ఈ శిబిరంలో మల్టీ పర్పస్ వర్కర్లకు బీపీ, షుగర్, ఇతర అనారోగ్య సమస్యలకు చెక్ చేసి మందులు అందించారు. డాక్టర్లు జి. రాజు, ఎం.కృష్ణకుమారి, ఎంపీవో నారాయణ, డీఈ శివయ్య, ఏఈలు నీలావతి, మల్లికార్జున్, ఏపీవో రంగ, ఏపీఎం రాంబాబు, కార్యదర్శి రవి, హాస్పిటల్ సిబ్బంది ఎంపీహెచ్ పద్మ, శ్రీను, ఉమా, సుధా పాల్గొన్నారు.

# పిహెచ్‌సి సందర్శించిన బిఆర్‌ఎస్ నాయకులు

ములకలపల్లి, ఆగస్టు 27 ప్రభాతవార్త:



బిఆర్‌ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు, మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావుల ఆదేశాల మేరకు ములకలపల్లి మండలంలో గల ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మండల బిఆర్‌ఎస్ నాయకులు బుధవారం సందర్శించారు. బిఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో రూ.1.20 కోట్లతో నూతన భవనం నిర్మించినప్పటికి కాంగ్రెస్ ప్రభుత్వం సరైన వైద్య సిబ్బందిని నియమించక పోవడం, డాక్టర్లు అందుబాటులో లేక పోవడం, పర్మినెంట్ ల్యాబ్ టెక్నీషియన్, ఫార్మాసిస్ట్, స్టాఫ్ నర్సులు లేక పోవడంతో రోగులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. అలాగే గ్రామాల్లో పారిశుద్ధ్యం లోపించడం వల్ల సామాన్య ప్రజలు విష జ్వరాల బారిన పడి అధిక సంఖ్యలో రోగులు ప్రభుత్వ ఆసుపత్రికి వస్తున్నారు. బిఆర్‌ఎస్ మండల కమిటీ పిహెచ్‌సిని సందర్శించిన సమయంలో వైద్య సదుపాయం కోసం వచ్చిన ఒక వృద్ధురాలిని ప్రశ్నించగా హాస్పిటల్ సిబ్బంది సెలైన్ బాటిల్స్ అందుబాటులో లేవని సమాధానం ఇచ్చారని వాపోయింది. ఇటువంటి కీలక సమయంలో ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వైద్య సిబ్బందిని నియమించి మందులు అందుబాటులో ఉంచాలని బిఆర్‌ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మోరంపూడి అప్పారావు, శనగపాటి సీతారాములు, బండి కొమరయ్య, సున్నం బాబూరావు, పుష్పాల చంద్రరావు, కోంద్రు సుందర్‌రావు, బైటి రాజేష్, పూరేటి నర్సింహారావు, సూరం పుల్లారావు, గూడపాటి సురేష్, తానం కృష్ణ, సాయి, వెంకన్న, సతీష్ తదితరులు పాల్గొన్నారు.




# వైద్య ఖర్చుల కోసం ఆర్థిక సాయం చేసిన చలువాది

– దాతల సాయం కోసం బాధిత కుటుంబం ఎదురుచూపు



**పాల్వంచ టౌన్, సెప్టెంబర్ 25 - ప్రభాతవార్త:** తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న యువకుడి దీన స్థితిని తెలుసుకున్న పాల్వంచ వర్తక సంగం కన్వీనర్ చలువాది ప్రకాష్ సాయం చేసేందుకు ముందుకొచ్చారు. తన దయార్ధ హృదయంతో తనవంతు సాయంగా రూ.5 వేలు నగదును సదరు యువకుడి తల్లిదండ్రులకు అందజేశారు. పాల్వంచకు చెందిన మిర్యాల నాగేశ్వరరావు, వీరలక్ష్మీ దంపతుల 21 సంవత్సరాల కుమారుడు సైదేశ్వరరావు లివర్ డ్యామేజీతో ప్రస్తుతంనిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. కూలీనాలీ చేసుకొని జీవించే వీరికి మెరుగైన వైద్యం అందించడం కష్టతరం అవుతోంది. ఎవరైనా దాతలు సాయం చేస్తే తమ కుమారుడు బ్రతుకుతాడని తల్లిదండ్రులు వేడుకుంటున్నారు.

# నీట్ ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో 128వ ర్యాంకు సాధించిన కిరణ్మయి

పాల్వంచ టౌన్, సెప్టెంబర్ 25 - ప్రభాతవార్త:



పాల్వంచ కో ఆపరేటీవ్ సొసైటీ ఉపాధ్యక్షుడు కాంపెల్లి కనకేష్ పటేల్, సంధ్య పటేల్ దంపతుల ద్వితీయ కుమార్తె కాంపెల్లి కిరణ్మయి పటేల్ తెలంగాణ రాష్ట్ర మెడికల్ యూనివర్సిటీ కాళోజీ నారాయణరావు యూనివర్సిటీ విడుదల చేసిన ర్యాంకుల ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో 128వ ర్యాంకు సాధించింది. పాల్వంచకు చెందిన కిరణ్మయి పటేల్‌ను పలువురు ప్రముఖులు అభినందించారు. కిరణ్మయి పదో తరగతిలో 10కి 10 జీపీఏలు సాధించి స్కూల్ టాపర్‌గా, ఇంటర్ బైపీసీలో శ్రీచైతన్య జూనియర్ కాలేజీ బాచుపల్లిలో చదివి వెయ్యి మార్కులకు 973 మార్కులు సాధించింది. 2024లో జరిగిన నీట్ పలితాల్లో 720 మార్కులకు గాను 673 మార్కులు సాధించి ఆలిండియా మెడికల్ కౌన్సిలింగ్ మొదటి రౌండ్‌లో కాకతీయ మెడికల్ కాలేజీ వరంగల్‌లో ఎంబీబీఎస్ సీటు సాధించి ఇంకా మెరుగైన కాలేజీ కోసం తదుపరి రౌండ్ కౌన్సిలింగ్ కోసం వేచియున్నారు.

# ఆర్యవైశ్య కార్పోరేషన్ చైర్మన్‌కు వినతి పత్రం అందజేసిన చలువాది

పాల్వంచ టౌన్, సెప్టెంబర్ 25 - ప్రభాతవార్త:



రాష్ట్ర ఆర్యవైశ్య కార్పోరేషన్ చైర్మన్ కాల్వ సుజాత భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారిని దర్శించుకొని తిరుగు ప్రయాణంలో పాల్వంచ అంబేద్కర్ సెంటర్‌లో ఆగి పాల్వంచ ఆర్యవైశ్య మహాసభ కమిటీ నుంచి అమరజీవి ఆంధ్రరాష్ట్ర అవతార పురుషులు మహనీయులు పొట్టి శ్రీరాములు పేరుతో ఉన్న తెలంగాణ విశ్వవిద్యాలయంను సురవరం ప్రతాప్‌రెడినడ పేరు కింద మారుస్తామని చెప్పడం సరికాదని అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డికి కాల్వ సుజాత ద్వారా ఈ నిర్ణయం పున: పరిశీలన చేయాలని కోరుతూ లేఖను పంపించారు. ఈ కార్యక్రమంలో చలువాది ప్రకాష్, కొదుమూరి దయాకర్, నవీన్, నల్లమోతు సాయి, ఉప్పల వెంకటేశ్వర్లు, పెండ్యాల సతీష్, వాసవీక్లబ్ ప్రెసిడెంట్ గూడెపు శ్రీనివాస్, బచ్చు శ్రీనివాస్, కొదుమూరి భాస్కర్‌లు పాల్గొన్నారు.

## - జిల్లా స్థాయి క్రీడలకు ఎంపికైన భరత్ స్కూల్ విద్యార్థులు

మధిర సెప్టెంబర్, 25 ప్రభాతవార్త :



ఖమ్మం జిల్లా మధిర మండల కేంద్రంలోని టీవీఎం ప్రభుత్వ పాఠశాలలో బుధవారం జరిగిన జోనల్ స్థాయి క్రీడల పోటీలలో మధిర పట్టణానికి చెందిన భరత్ టెక్నో స్కూల్ విద్యార్థులు సీనియర్, జూనియర్ కబడ్డీ విభాగాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన రమ్య, లాస్య, చంద్రిక ముగ్గురు విద్యార్థినులు 27న ఖమ్మంలో జరిగే జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైనట్లు క్రీడల పోటీల నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా తమ పాఠశాల నుండి అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయి క్రీడలకు ఎంపికైన ముగ్గురు విద్యార్థినీయులను మండల విద్యాశాఖ అధికారి ప్రభాకర్, పాఠశాల అధినేత శీలం విద్యాలత వెంకటరెడ్డి ప్రత్యేకంగా అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా వీరికి శిక్షణ ఇచ్చిన పీఈటీలు నీలిమ, రవి లను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ జింకల కోటేశ్వరరావు, ఉమా, డీన్ రవీందర్‌రెడ్డి, స్రవంతి నాగరాజు, పాషా, అజీమ్, ప్రసాద్, భవానీ, శశికళ తదితరులు పాల్గొన్నారు.

## బోనకల్ ఎంఇఓగా దామాల పుల్లయ్య

### అభినందనలు తెలిపిన ఉపాధ్యాయ సంఘం నాయకులు

బోనకల్, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త



మండలంలోని కలకోట గ్రామానికి చెందిన దామాల పుల్లయ్య మండల విద్యాశాఖ అధికారిగా బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం రావినూతల పాఠశాల ప్రధానోపాధ్యాయులుగాను, నోడల్ అధికారికగాను పని చేస్తున్నారు. విద్యాశాఖ జారీ చేసిన ఉత్తర్వుల్లో భాగంగా ఆయనకు ఎంఈఓగా పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించారు. 1998లో సోషల్ స్కూల్ అసిస్టెంట్‌గా మేమునూరు మండలం జడ్పిహెచ్ఎస్‌వెంకటాపురంలో ఉద్యోగ జీవితాన్ని ప్రారంభించారు. 2009లో చింతూరు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా పదోన్నతి పొందారు. 2010 నుంచి 2013 వరకు అదే మండలం ఎంఇఓగా బాధ్యతలు నిర్వహించారు. 2013-2016 వరకు ఎస్ఎస్ఏలో సిఎంఒగాను, 2021-2023 వరకు కొణిజర్ల మండల నోడల్ అధికారిగాను, గత ఏడాది సెప్టెంబర్ నుంచి నేటి వరకు బోనకల్ మండల నోడల్ అధికారిగా పని చేస్తున్నారు. బాధ్యతలు స్వీకరించిన ఆయనకు పిఆర్‌టియు, యుటిఎఫ్ నాయకులు దుర్గా ప్రసాద్, కొనకంచి రామ్మోహన్, గుగులోత్ రామకృష్ణ, సిహెచ్.రవికుమార్, ఎం.వెంకటేశ్వరరావు, సదాబాబు, ఝాన్సీ, గోపాలరావు, రత్నకుమార్, సిఆర్‌పిలు శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సత్కరించారు.

## విద్యార్థులకు స్కూల్ బ్యాగ్‌లు పంపిణీ

టేకులపల్లి, ప్రభాతవార్త,సెప్టెంబర్ 25:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలంలోని ఎంపీపీఎస్ కొప్పురాయి విద్యార్థులకు ఎన్‌జీఓ సహకారంతో బుధవారం స్కూల్ బ్యాగులను పంపిణీ చేశారు.ఈ మేరకు టేకులపల్లి మండల ఎంఈఓ ఏ జగన్, గ్రామస్థులు వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూ జిల్లా ఉపాధ్యక్షులు టీ రవిందర్, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి జీ మోతిలాల్, బీ రమేష్ బాబు, పీఆర్‌టీయూ నాయకులు డీ పన్నాలాల్ కొప్పురాయి స్కూల్ హెచ్ఎం బాలాజీ పాల్గొన్నారు.



## పేదలకు వరం 'పోషణ్ అభియాన్'

### ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య

టేకులపల్లి, ప్రభాతవార్త, సెప్టెంబర్ 25:



పోషణ్ అభియాన్ పేదలకు వరం అని, అంగాన్వాడీ కేంద్రల్లో చిన్నారులకు,గర్భిణీ స్త్రీలు, బాలింతకు బలమైన పౌష్టికాహారం అందిస్తున్నమని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. టేకులపల్లి మండలంలోని బోడు రైతు వేదికలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోషణ్ అభియాన్ కార్యక్రమంలో బుధవారం ఆయన పాల్గొని మాట్లాడారు.ప్రభుత్వం అందజేసే పథకాలను చిన్నారులు, గర్భిణీలు, బాలింతలు వినియోగించుకోవాలని అన్నారు. పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా వారి ఫ్యూచర్ మెరుగ్గా ఉంటుందని అన్నారు. ప్రభుత్వం ఆసుపత్రులో మెరుగైన సౌకర్యలు ఉన్నయని ప్రజలు వినియోగించుకోవాలని,కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సౌకర్యలను అందిస్తుందని అన్నారు. ప్రైవేటు హస్పటల్‌కి వెళ్ళి అప్పులపాలు కావొద్దని సూచించారు.పోషకాహార లోపాలను అధికమించడానికి అంగన్వాడీ వర్కర్లు మహిళలలో అవగాహన కల్పించాలని అన్నారు. అనంతరం గర్భిణీ స్త్రీలకు సీమాంతం కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో నాగ భావని, ఎంపీడీవో వీరభద్రం, సీడీపీవో మంగతార , సూపర్‌వైజర్లు ఎండీ ఖాలిదా బేగం, కే అనురాధ, బీ నిర్మల, జీ లక్ష్మి, కే యశోదమ్మ, కే విజయకుమారి, జీ సరాజ్య లక్ష్మి , సీహెచ్‌వో పార్వతి, చంద్రకళ, విజయ వెంకటేశ్వర్లు, దేవా, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## సులానగర్ పీహెచ్‌సీలో సదుపాయాలు నిల్

### టేకులపల్లి మండల బీఆర్ఎస్ నాయకులు

టేకులపల్లి, ప్రభాతవార్త, సెప్టెంబర్ 25:




టేకులపల్లి మండలంలోని సులానగర్ పీహెచ్‌సీలో మౌళిక సదుపాయాలు కూడా లేవని టేకులపల్లి మండల బీఆర్ఎస్ అధ్యక్షులు బొమ్మెర వరప్రసాద్,ప్రధాన కార్యదర్శి బోడా బాలునాయక్ అన్నారు. టేకులపల్లి మండలంలోని సులానగర్ పీహెచ్‌సీను బుధవారం మండల బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సందర్శించి వసతులను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కేసీఆర్ నాయకత్వంలో ప్రభుత్వ హస్పటల్ పర్యవేక్షణ ఉండేదని, కాంగ్రెస్ ప్రభుత్వం పేదలను పట్టించుకోవట్లేదని కనీస వసతులను కూడా కల్పించడం లేదన్నారు. స్టాఫ్ నర్స్‌లు లేరని, సరైన వైద్యం, మందులు అందడంలేదన్నారు. ల్యాబ్ టెక్నిషియన్స్ లేరని ప్రజలు ఇబ్బందులు పడుతున్నరని అన్నారు. ప్రజలకు ఇచ్చి హమీలను నేరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం చెందిదన్నారు. ఈ సందర్భంలో బీఆర్ఎస్ మండల అధికార ప్రతినిధి కిషన్‌నాయక్, నాయకులు కుమ్మరి కిరణ్, టీ రవి, బానోత్ రవి, బోద రమేష్, కే కుమార్ పాల్గొన్నారు.

## ఎంఈఓ ఠాకూర్ రాంసింగ్ సేవలు మరువలేనివి

### టేకులపల్లి మండల నూతన ఎంఈఓగా ఏ జగన్

టేకులపల్లి, ప్రభాతవార్త,సెప్టెంబర్ 25:

టేకులపల్లి మండల విద్యాశాఖాధికారిగా బాధ్యతలు స్వకరించిన ఏ జగన్ ను బుధవారం పీఆర్‌టీయూ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ మేరకు గతంలో పనిచేసిన ఠాకూర్ రాంసింగ్‌ను వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పీఆర్‌టీయూ మండల అధ్యక్షులు మోతిలాల్ మాట్లాడుతూ..టేకులపల్లి మండలంలో గతంలో పనిచేసిన ఎంఈఓ టీ రాంసింగ్ సేవలను మరువలేమని అన్నారు. ఉపాధ్యయులకు ఎన్నో శిక్షణలు మరెన్నో కార్యక్రమాలను నిర్వహించారని కొనియాడారు. జిల్లా ఉపాధ్యక్షులు రవీందర్, మండల నాయకులు రమేష్, ఉపాధ్యక్షులు రమణ, డీ పన్నాలాల్ మండల సీఆర్పీలు పాల్గొన్నారు.




## తుఫాన్' బాదితులకు న్యాయం చేయండి

### -తహశీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన,ధర్నా

మధిర,సెప్టెంబర్25,ప్రభాతవార్త



ఇటీవలి కురిసిన తుఫాన్ ప్రభావంతో నష్టపోయిన కుటుంబాలకు అన్యాయం జరిగిందని పేర్కొంటూ బాధిత కుటుంబాలకు చెందిన పలువురు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో బుధవారం మధిర తహశీల్దార్‌కార్యాలయం వద్ద నిరసనను ధర్నాను చేపట్టారు. ఈసందర్భంగా సిపిఎం జిల్లా నాయకుడు శీలంనర్సింహారావు మాట్లాడుతూ తుఫాన్ ప్రభావంతో మండలపరిధిలో అనేక కుటుంబాలు తీవ్రంగా నష్టపోయాయని, ప్రభుత్వం ఆదుకుంటుందన్న ఆలోచనలతో ఉన్న వారిని అధికారులు బాదితులుగా తమను గుర్తించకుండా పలుకుబడి ఉన్న వారిని, రాజకీయనాయకులకు న్యాయం చేసారని ఆవేదన వ్యక్తంచేసారు. మండల పరిధిలోని మడుపల్లి,ఆత్కూరు, తొండలగోపవరం, రాయపట్నం తదితర గ్రామాలలో క్షేత్రస్థాయిలో సర్వేచేసిన యంత్రాంగం పారదర్శకతతో తుఫాను నష్టాన్ని అంచనావేయలేదన్నారు. తక్షణమే గ్రామాలలో నష్టపోయిన కుటుంబాలకు ప్రభుత్వం నుండి అందించాల్సిన సాయం అందేలా అధికారులు చర్యలు చేపట్టాలని డిమాండ్‌చేసారు. ఈమేరకు తహశీల్దార్‌కు వినతిపత్రాన్ని అందచేసారు. ఈకార్యక్రమంలో నాయకులు మద్దాలప్రభాకర్, తేలప్రోలురాధాకృష్ణ, పల్లెకంటివిల్సన్, శ్రీనివాసరావు, కొండయ్య,సుధాకర్,శివ తదితరులు పాల్గొన్నారు.

## ఎంఈవోగా మురళీమోహన్‌రావు

ఎర్రుపాలెం, సెప్టెంబరు 25, ప్రభాతవార్త:



మండలంలోని మీనవోలు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా పనిచేస్తున్న మురళీ మోహన్‌రావు ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు మండల విద్యాశాఖ అధికారిగా బుధవారం మానవ వనరులకేంద్రంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు తనకు అప్పగించిన బాధ్యతలను ఎలాంటి నిర్లక్ష్యం, అవకతవకలు లేకుండా సక్రమంగా నిర్వహిస్తానని తెలిపారు. నూతనంగా ఎంఈవోగా బాధ్యతలు చేపట్టిన మురళీమోహన్‌రావుకు పలువురు అధికారులు, రాజకీయ నాయకులు అభినందనలు తెలిపారు.

## జమలాపురం హుండీ ఆదాయం రూ.29.51లక్షలు

ఎర్రుపాలెం, సెప్టెంబరు 25, ప్రభాతవార్త:



తెలంగాణ తిరుపతిగా ప్రసిద్ధిగాంచిన జమలాపురం శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయానికి సంబంధించి బుధవారం లెక్కింపు నిర్వహించారు. 91 రోజులకు గానూ రూ.29,51,477 ఆదాయం వచ్చినట్లు ధర్మాదాయశాఖ సహాయ కమిషనర్ ఎం.వీరస్వామి తెలిపారు.

## శ్రీదేవి నవరాత్రి మహోత్సవాల పోస్టర్లు ఆవిష్కరణ

ఎర్రుపాలెం, సెప్టెంబరు 25, ప్రభాతవార్త:



తెలంగాణ తిరుపతిగా ప్రసిద్ధిగాంచిన జమలాపురం శ్రీ వేంకటేశ్వరస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో వచ్చేనెల 3నుంచి 12వతేదీ వరకు శ్రీదేవి నవరాత్రి మహోత్సవాలు నిర్వహించటం జరుగుతుందని సహాయ కమిషనర్ ఎం.వీరస్వామి తెలిపారు. బుధవారం ఉత్సవాలకు సంబంధించి కరపత్రాలను ఆవిష్కరించారు. కొత్తూరు జగన్మోహన్‌రావు, ఉప్పల శ్రీరామచంద్రమూర్తి, ఉప్పల మురళీమోహన్‌శర్మ, విజయకుమారి పాల్గొన్నారు.



## ప్రతి విద్యార్థికి ఆంగ్ల పరిజ్ఞానం అందించేలా ప్రత్యేక కోర్సు

### స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా.పి.శ్రీజ ఆంగ్ల భాష కోర్సు అమలుపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించిన అదనపు కలెక్టర్

ఖమ్మం విద్యావిభాగం, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త: ప్రభుత్వ పాఠశాలల్లో చదివే ప్రతి విద్యార్థికి ఆంగ్ల పరిజ్ఞానం అందించేలా ప్రత్యేక కోర్సు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా.పి.శ్రీజ అన్నారు. బుధవారం జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో 6వ,7వ తరగతి విద్యార్థులకు ఆంగ్ల భాష కోర్సు అమలుపై కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, సంబందిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఆంగ్ల భాష పరిజ్ఞానం పెంపొందించేందుకు అమలు చేస్తున్న ఆంగ్ల భాష కోర్సులో గమనించిన అంశాలను అధికారులు వివరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వపాఠశాలల్లోని విద్యార్థులకు ఆంగ్ల భాష పరిజ్ఞానం, ఆంగ్ల భాషలో మాట్లాడటం రావాలనే సంకల్పంతో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఉన్నత పాఠశాలల్లో ఆంగ్ల భాష కోర్సు అమలు చేస్తున్నామని, ముందస్తుగా 16 ఉన్నత పాఠశాలలను ఎంపిక చేసుకుని, అందులో ఉన్న ఇంట్రాక్టివ్ ప్యానల్స్ ద్వారా ఆడియో, వీడియో వినియోగిస్తూ పిల్లల్లో ఆంగ్ల భాష పరిజ్ఞానం పెరిగేలా ప్రతిరోజు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నామన్నారు. ప్రతిరోజు 6వ,7వ తరగతి విద్యార్థులకు 30నిమిషాలపాటు ఇంరాక్టివ్ ప్యానల్స్ ద్వారా ఆంగ్ల భాష కోర్సు బోధన చేస్తున్నామన్నారు. పిల్లల పరిజ్ఞానం ప్రకారం బిగినర్, ఇంటర్మీడియట్, ప్రొఫిషియంట్ మూడు క్యాటగిరీలుగా విభజించామన్నారు. ప్రతి విద్యార్థి ఆంగ్లం చదవడం, రాయడం, మాట్లాడటం రావాలని, ఆ దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాదికారి సోమశేఖరశర్మ, ఏఎంఓ రవి, ప్రాజెక్ట్ అధికారి రామకృష్ణ, ఆంగ్ల ఉపాధ్యాయులు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## సమాజాభివృద్ధిలో యువతే కీలకం : కలెక్టర్



కొత్తగూడెం కలెక్టరేట్, సెప్టెంబర్25 – ప్రభాతవార్త: ప్రపంచాన్ని అభివృద్ధి దిశగా యువతే నడిపించగలదని జిల్లా కలెక్టర్ జితేశ్ వి పాటిల్ అన్నారు. జిల్లా యువజన, క్రీడలశాఖ ఆధ్వర్యంలో బుధవారం కొత్తగూడెం క్లబ్‌లో జిల్లాస్థాయి యువజనోత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ పాల్గొని దీపాలను వెలిగించి, స్వామి వివేకానంద చిత్రపటానికి పూలదండను వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతు ఆధునిక సమాజాన్ని మరింత ఉన్నతంగా తీర్చిదిద్దే బాధ్యత యువతపై ఉందని వారు వివేకానందడి బోదనలను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. ప్రసారమాధ్యమాలు లేని రోజుల్లోనే వివేకానందుడి ప్రసంగం ప్రపంచానికి చేరువైందని, ఆయన ప్రసంగాలకు ఆకర్షితులైన యువత పెద్దఎత్తున స్వాతంత్ర్య పోరాటంలో భాగస్వాయ్యులైయ్యారన్నారు. రుద్రమదేవి, కొమురంభీం వంటి శక్తివంతమైన వ్యక్తులు ఈ ప్రాంతం నుంచే వచ్చారన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల జీవితాలను స్ఫూర్తిగా తీసుకొని యువత ఆరోగ్యం, దేశాభివృద్ధికి తమవంతు కృషిని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీవో విద్యాచందన, యువజన, క్రీడల జిల్లా అధికారి పరంధామరెడ్డి, పాఠశాలవిద్య సైన్సు అధికారి చలపతిరాజు, ఇంటర్మీడియట్ అధికారి వెంకటేశ్వర్లు, యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ ప్రిన్సిపల్ జగన్‌మోహన్‌రాజు తదితరులు పాల్గొన్నారు.





## పారిశుద్ధ్య కార్మికులు ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయొద్దు : కలెక్టర్

### - కార్మికుల సేవలు శ్లాఘనీయం

కొత్తగూడెం కలెక్టరేట్, సెప్టెంబర్25 – ప్రభాతవార్త:



ప్రజల ఆరోగ్య పరిరక్షణకు పారిశుద్ధ్య కార్మికులు అందిస్తున్న సేవలు శ్లాఘనీయమని జిల్లా కలెక్టర్ జితేశ్ వి పాటిల్ అన్నారు. స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమాల్లో భాగంగా బుధవారం పాల్వంచ మున్సిపల్ పరిథిలో పారిశుద్ధ్య కార్మికులకు ప్రత్యేక వైద్యశిబిరాన్ని జిల్లా వైద్యారోగ్యశాఖాధికారి భాస్కర్‌నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ వైద్యశిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు పారిశుద్ధ్య కార్మికులు ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలని, నిర్లక్ష్యం చేయవద్దన్నారు. వైద్యపరీక్షలు చేయించుకొని అవసరమైన చికిత్సలు చేయించుకోవాలన్నారు. మున్సిపల్ ప్రజలకు పరిశుభ్రతపై మరింత అవగాహనను కల్పించాలని వారికి సూచించారు. కార్మికులు సమాజానికి అందిస్తున్న సేవలను గుర్తిస్తామని, సంక్షేమ కార్యక్రమాల అమలులో వారికి తగిన ప్రాధాన్యతను ఇస్తామన్నారు. ప్రజారోగ్య పరిరక్షణకు వారు చేస్తున్న కృషిని అభినందించారు. ఉత్తమ సేవలు అందిస్తున్న కార్మికుల్లో కొందరిని కలెక్టర్ శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విద్యాచందన, మున్సిపల్ కమిషనర్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మహాత్యాగశీలి కొండాలక్ష్మణ్‌బాపూజీ

### - మణుగూరులో కొండాలక్ష్మణ్‌బాపూజీ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే పాయం

మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 25 :



మహాత్యాగశీలి కొండాలక్ష్మణ్‌బాపూజీ తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆయన పోషించిన పాత్ర మరువలేనిదని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన బుధవారం మణుగూరు మండల కేంద్రంలోని జడ్పీహైస్కూలు ముందు నూతనంగా ఏర్పాటున స్వాతంత్ర్య సమరయోధులు, మాజీమంత్రి కొండాలక్ష్మణ్‌బాపూజీ కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ సాధన ఉద్యమం 1969 తొలిదశ పోరాటంలో కీలకపాత్ర పోషించి మంత్రి పదవిని కూడా త్యజించిన త్యాగశీలి కొండాలక్ష్మణ్‌బాపూజీ అని అన్నారు. నిజాం నిరంకుశత్వానికి వ్యతిరేకంగా ప్రత్యేక తెలంగాణ కోసం మూడు దశల ఉద్యమాల్లో ప్రముఖపాత్ర పోషించారని అన్నారు. అటువంటి మహానాయకుని విగ్రహాన్ని ఆవిష్కరించుకోవడం ఆనందకరమని, ఎల్లప్పుడూ కొండాలక్ష్మణ్‌బాపూజీని స్మరించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు తహశీల్దార్ వి.రాఘవరెడ్డి, ఎంపీడీవో శ్రీనివాసరావు, ఎంపీవో వెంకటేశ్వరరావు, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్, పద్మశాలీ సంఘం అధ్యక్షులు డాక్టర్ సమ్మయ్య, అన్ని కులసంఘాల నాయకులు, రాజకీయపార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య విద్యాసంస్థల భారీ విరాళం

### మల్లెంపాటి శ్రీధర్‌కు కృతజ్ఞతలు తెలిపిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



ఖమ్మం విద్యావిభాగం, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త: ఇటీవల తెలంగాణలో సంభవించిన వరదల విలయాన్ని చూచి చలించిపోయిన తెలంగాణ శ్రీ చైతన్య విద్యాసంస్థల యాజమాన్యం చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టరన మల్లెంపాటి శ్రీవిద్యలు వరద బాధితుల సహాయనిధికి 25లక్షల భారీ విరాళాన్ని అందజేశారు. మంగళవారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నివాసంలో కలిసి 25లక్షల రూపాయల చెక్కును ముఖ్యమంత్రి సహాయనిధికి అందజేశారు. గ్రామీణ, మండల, పట్టణ విద్యార్థులకు అత్యుత్తమ కార్పొరేటు విద్యను అందించడంలోనే కాక మానవతాదృక్పదంలోను, సామాజిక బాధ్యతలలోనూ, తెలంగాణ శ్రీ చైతన్య విద్యాసంస్థలు ఎల్లప్పుడు ముందుంటాయని శ్రీధర్ తెలిపారు. అంతే కాకుండా గత ఆదివారం ఖమ్మంలో శ్రీ చైతన్య విద్యాసంస్థలలో పనిచేస్తున్న వరదలో నష్టపోయిన తమ సిబ్బందికి 10లక్షల ఆర్థిక సహాయం, విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశామని ఆయన తెలిపారు. మానవతా దృక్పదం సామాజిక బాధ్యతతో భారీ విరాళాన్ని అందజేసిన చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్‌ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రిని కలిసిన వారిలో ప్రముఖ సామాజిక కార్యకర్త తుమ్మల యుగంధర్, డైరెక్టర్ రవ్‌తేజ్, పాఠశాలల డి.జియం.చేతన్ మాథుర్ తదితరులు ఉన్నారు.

# జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు దక్కాలన్నదే ఏకైక లక్ష్యం

**జర్నలిస్ట్ యూనియన్ నేతల ఏకగ్రీవ తీర్మానం**

**హౌసింగ్ కమిటీ నూతన అధ్యక్షునిగా కనకం సైదులు ఎన్నిక**

**హౌసింగ్ సొసైటీలో కీలక పరిణామాలు**

**జర్నలిస్టుల్లో నూతన ఉత్సాహం**





ఖమ్మం, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త: ఖమ్మం హౌసింగ్ సొసైటీలో కీలక పరిణామం చోటు చేసుకున్నది. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు దక్కాలన్న ఏకైక లక్ష్యంతో మూడు జర్నలిస్టుల యూనియన్ల పెద్దలు ఏకతాటిపైవచ్చి ఏక వాక్య తీర్మానాన్ని ప్రవేశపెట్టి హౌసింగ్ కమిటీ ప్రక్షాళన తదనంతరం నూతనకార్యవర్గ ఎంపికకు శ్రీకారం చుట్టాలని సూచించారు. హౌసింగ్ కమిటీ అత్యవసర సమావేశంలో నూతన అధ్యక్షులుగా కనకం సైదులును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఖమ్మంలోని మంచికంటి భవనంలో బుధవారం తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టీజేఎఫ్) ఖమ్మంజిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (ఐజేయు) జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు పల్లా కొండలరావు నేతృత్వంలో అత్యవసర సమావేశాన్ని నిర్వహించారు. హౌసింగ్ కమిటీ పాలకవర్గ సభ్యులు, వలు జర్నలిస్టు యూనియన్ల నాయకులు జర్నలిస్టులు పెద్ద ఎత్తున సమావేశానికి తరలివచ్చారు. ఈ సందర్భంగా టియుడబ్ల్యూజే(టిజెఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ ఏక వాక్య తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సూచన మేరకు ఖమ్మం హౌసింగ్ కమిటీ ప్రక్షాళన చేసి తదనంతరం నూతన కమిటీని ఎన్నుకోవాలన్న తీర్మానాన్ని ప్రవేశపెట్టడంతో ఐజేయు జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు, ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు పల్లా కొండలరావులు దానిని బలపరుస్తూ తీర్మానాన్ని ఆమోదించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 320 మంది జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు దక్కాలన్నదే తమ ఏకైక లక్ష్యమని ఇందులో ఎటువంటి భేదాభిప్రాయాలు లేవని స్పష్టం చేశారు. జర్నలిస్టుల చిరకాల స్వప్నం ఇళ్ల స్థలాల ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసి సకాలంలో ఇళ్ల స్థలాలు వచ్చే విధంగా హౌసింగ్ కమిటీ ఆ దిశగా అడుగులు వేయ్యాలని సూచించారు. పదవులు ముఖ్యంకాదని ఇళ్ల స్థలాలు సాధించడమే ప్రథమ కర్తవ్యమని అందుకు ప్రతి జర్నలిస్టు తమ వంతు సహాయ సహకారాలు అందించి సంయమనంతో ఉండాలని కోరారు.

**– హౌసింగ్ కమిటి అధ్యక్షునిగా కనకం సైదులు –**



హౌసింగ్ కమిటీ పాలక వర్గ సమావేశం అత్యవసరంగా బుధవారం నవమావేశవయ్యారు. హౌసింగ్ కమిటీ ఉపాధ్యక్షులు బొల్లం శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో డైరెక్టర్లు పాల్గొని ఏకగ్రీవంగా హౌసింగ్ కమిటీ అధ్యక్షున్ని ఎన్నుకున్నారు. టెన్ టీవి ఖమ్మం ఉమ్మడి జిల్లా ప్రతినిధి కనకం సైదులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కనకం సైదులు అధ్యక్షతన తదానంతరం జరిగే సమావేశంలో ప్రధాన కార్యదర్శి,కోశాధికారితో పాటు నూతనంగా కమిటీకి మరికొంతమంది సభ్యులను ఎన్నుకోనున్నారు. మొత్తం మీద జర్నలిస్ట్ యూనియన్ పెద్దలు, హౌసింగ్ కమిటీ ఇరువురు కూడా ఏకతాటిపై వచ్చి ఇళ్ల స్థలాల ప్రక్రియకు శ్రీకారం చుట్టడం జర్నలిస్ట్ వర్గాల్లో నూతన ఉత్సాహాన్ని తెప్పించాయి. రెండు రోజుల్లో పూర్తిస్థాయి నూతన కమిటీ ఎన్నిక అనంతరం మంత్రులను కలిసి వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలపనున్నారు. ఈ కార్యక్రమంలో మూడు యూనియన్ల ప్రధాన కార్యదర్శులు చిర్రా రవి, ఏనుగు వెంకటేశ్వర్లు, కె.శ్రీనివాస్‌రెడ్డి, హౌసింగ్ కమిటీ నూతన అధ్యక్షులు కనకం సైదులు, ఉపాధ్యక్షులు బొల్లం శ్రీనివాస్, కోశాధికారి సాంబశివరావు, డైరెక్టర్లు ఖదీర్, వాసు, మైన పాపారావు, అప్పారావు, మాటేటి వేణు, సివిఆర్ శ్రీను, ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్‌బాబు, పలువురు జర్నలిస్టు నేతలు ప్రశాంత్‌రెడ్డి, సాగర్, చక్రవర్తి,మహేందర్, శ్రీధర్, మోహినుద్దీన్, నాగరాజు, కొరకొప్పుల రాంబాబు, ముత్యాల కోటేశ్వరరావు, బిక్కీగోపి, మహిళా ప్రతినిధి ఈశ్వరి, చెరుకుపల్లి శ్రీనివాస్, కె.వి.పురుషోత్తం, మేడి రమేష్, జానిపాషా, అమరవరపు కోటేశ్వరరావు, కిరణ్,సత్యనారాయణ, వెంకటకృష్ణ, రాము, వెంకట్, పులి శ్రీను, ఈసంపల్లి వెంకటేశ్వర్లు, మురళి, నల్లమోతు శ్రీను, ఉత్కంఠం శ్రీను, గుండ్ల రాంబాబు, మోహన్, సునీల్ తదితరులు పాల్గొన్నారు.




ఖమ్మం, కార్పొరేషన్, రఘునాధపాలెం, కల్లూరల్, ఖమ్మం రూరల్



## కస్నాతండాకు చేయూతను అందించిన యస్‌బిఐటి

ఖమ్మం, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త: ఇటీవల ఖమ్మం నందు వచ్చిన వరదలలో జనజీవనం స్తంభించిన నేపధ్యంలో దోర్నకల్ మండలం కస్నాతండాను సందర్శించి వారికి అండగా నిలిచినట్లు యస్‌బిఐటి కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. ప్రభావిత ప్రాంతాన్ని ప్రత్యక్షంగా సందర్శించి సంబంధిత కుటుంబాలతో ముచ్చటించినట్లు వారికి నిత్యవసర వస్తువులు పంపిణీ చేసినట్లు వారు తెలిపారు. యస్‌బిఐటి విద్యార్థుల, ప్రముఖ ఎన్నారై సేవా సంస్థ అష్టా వారి సహకారంతో 300కుటుంబాలకు నిత్యవసర వస్తువులు పంపిణీ చేసినట్లు కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా.జి.ధాత్రి తెలిపారు. వరద విపత్తు సమయం నుండి తమ విద్యార్థుల సహకారంతో అన్నదానం పుస్తక పంపిణీ మరియు ఇతర సేవా కార్యక్రమాలను నిర్వహించినట్లు వారు గుర్తు చేశారు. తమ విద్యార్థులు, అష్టా సంస్థతో పాటు కస్నాతండా మాజీ సర్పంచ్ రాంమూర్తి, వెంకన్న,బాబూరావుతోపాటు స్థానికులు సహకరించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డా.జి.రాజ్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా సహకరించిన విద్యార్థులకు స్థానికులకు మరియు అష్టా సంస్థ ప్రతినిధులకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డా.కె.అమిత్ బింధాజ్, అకడమిక్ డైరెక్టర్స్ గంధం శ్రీనివాసరావు, డా.ఎ.వి.వి.శివప్రసాద్, జి.ప్రవీణ్‌కుమార్, డా.జె.రవీంద్రబాబు, డా.యన్.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధితులు కోల్పోయిన సర్టిఫికెట్ల జారీకి కట్టుదిట్టమైన చర్యలు

**స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా.పి.శ్రీజ**

**సర్టిఫికెట్ జారీ కోసం ప్రత్యేక క్యాంపుల ఏర్పాటు**

**237 పాఠశాలల్లో బాలికలకు సెల్ఫ్‌డిఫెన్స్ శిక్షణ తరగతులు**

**ముంపు బాధితులు కోల్పోయిన సర్టిఫికెట్లజారీ, పాఠశాల విద్యలో తీసుకుంటున్న చర్యలపై అదనపు కలెక్టర్ మీడియా సమావేశం**



ఖమ్మం, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త: వరద బాధితులు కోల్పోయిన వివిధ రకాల సర్టిఫికెట్ల జారీకి కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నట్లు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా.పి.శ్రీజ అన్నారు. బుధవారం ముంపు బాధితులు కోల్పోయిన సర్టిఫికెట్ల జారీ, పాఠశాల విద్యలో తీసుకుంటున్న చర్యలపై కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా.పి.శ్రీజ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వరదల కారణంగా దెబ్బతిన్న ఇండ్లలో వరద బాధితులు కోల్పోయిన సర్టిఫికెట్ల జారీకి ప్రణాళిక బద్ద చర్యలు చేపట్టినట్లు తెలిపారు. వరదల కారణంగా కోల్పోయిన సర్టిఫికెట్ల జారీ కోసం జిల్లాలో వరద ప్రభావిత ప్రాంతాల్లోని ఇండ్ల వద్ద నిర్వహించిన సర్వే ఆధారంగా ఇప్పటి వరకు దాదాపు పదవ తరగతి సర్టిఫికెట్ల కోసం 680, ఇంటర్ 454, డిగ్రీ బిటెక్ సంబంధించి 94, పిజి 47, పాస్‌పోర్ట్‌కు 29 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. అదే విధంగా రెవెన్యూకి సంబంధించి ఆదాయ సర్టిఫికెట్లు 269, కుల ధ్రువీకరణ పత్రాలు 376,నివాస ధ్రువీకరణ పత్రాలు 189, ఓబిసి సర్టిఫికెట్లు 77, పాస్‌పుస్తకాలు 88, ఆధార్‌కార్డు 388,రేషన్‌కార్డు 182 కోల్పోయినట్లు దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. విద్యా సర్టిఫికెట్లకు సంబంధించి విద్యార్థి పేరు, చిరునామా, పాసైన సంవత్సర వివరాలు విద్యాశాఖకు జిల్లా యంత్రాంగం ద్వారా ప్రతిపాదనలు పంపి సర్టిఫికెట్ల జారీ చేయిస్తామన్నారు. పాస్‌పోర్ట్ అధికారులతో కూడా మాట్లాడి వాటిని జారీ చేసేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. రెవెన్యూ సంబంధిత సర్టిఫికెట్ల జారీ కోసం ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేస్తున్నామన్నారు. రాబోయే రెండు, మూడు వారాలలో పూర్తిస్థాయిలో ప్రజలందరికీ వారికి సంబంధించిన సర్టిఫికెట్ల జారీ ప్రక్రియ పూర్తి చేసే దిశగా అధికార యంత్రాంగం చిత్తశుద్ధితో పనిచేస్తుందని అదనపు కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని 237 ప్రభుత్వ పాఠశాలల్లో బాలికలకు సెల్ఫ్ డిఫెన్స్‌లో శిక్షణ అందించేందుకు వారానికి 3రోజులపాటు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామని దీనికోసం 120 మంది మాస్టర్లను తాత్కాలికంగా ఏర్పాటు చేసుకున్నామని అదనపు కలెక్టర్ తెలిపారు. ప్రతి బుధవారం జిల్లా అధికారులు ప్రభుత్వ పాఠశాలల్లో పర్యటించి మధ్యాహ్న భోజన నాణ్యతను తనిఖీ చేసి, విద్యార్థులకు మెరుగైన భోజనం అందించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సూచనలు అందిస్తున్నారని అదనపు కలెక్టర్ అన్నారు. ప్రతి నెలా ప్రభుత్వ పాఠశాలల్లో పేరెంట్ టీచర్స్ మీటింగ్ పకడ్బందీగా జరుగుతుందని ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం నాణ్యత, విద్యార్థుల హాజరు, పేరెంట్ టీచర్స్, మీటింగ్ నిర్వహణకు కలెక్టర్ ప్రత్యక్షంగా పర్యవేక్షిస్తున్నారన్నారు. జిల్లాలోని 50 పాఠశాలల్లో ముందస్తుగా ఇంగ్లీష్ ల్యాబ్‌లను ఏర్పాటు చేశామని, భవిష్యత్తులో దశల వారీగా జిల్లా వ్యాప్తంగా ఈ ల్యాబ్‌లను విస్తరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం పాత్రికేయులు అడిగిన వివిధ సందేహాలకు,ప్రశ్నలకు అదనపు కలెక్టర్ సమాధానాలు చెప్పారు. ఈ మీడియా సమావేశంలో జిల్లా విద్యాధికారి సోమశేఖర శర్మ, అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# ఏఐటీయూసీ త్యాగాలతోనే బోనస్

- టీబీజీకేఎస్ చీప్‌ట్రిక్స్ మానుకోవాలి
- సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) రాష్ట్రప్రధాన కార్యదర్శి కొరివి రాజ్‌కుమార్



మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 25 : అనేక హక్కులు సాధించిన యూనియన్ ఏఐటీయూసీ అని ఏఐటీయూసీ త్యాగాలతోనే సింగరేణి కార్మికులకు బోనస్ అని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) రాష్ట్రప్రధాన కార్యదర్శి కొరివి రాజ్‌కుమార్ అన్నారు. ఆయన బుధవారం మణుగూరు పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సింగరేణి సంస్థ లాభాల్లో 33శాతం వాటాను సాధించామని, కాంట్రాక్టు కార్మికులకు రూ.5వేలు ప్రకటించేవరకు పట్టుబట్టి సాధించామని అన్నారు. లాభాలవాటా విషయంలో టీబీజీకేఎస్ యూనియన్ చీప్‌ట్రిక్స్ ప్లేచేస్తుందని అన్నారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఏ ప్రాతిపదికన లాభాలవాటా ఇచ్చారో చెప్పాలన్నారు. ఏఐటీయూసీ యూనియన్‌పై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని, గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఏ ప్రాఫిట్‌పై లాభాలు ప్రకటించిందో చెప్పాలన్నారు. కార్మికవర్గాన్ని తప్పుదోవ పట్టిస్తున్న టీబీజీకేఎస్ వాస్తవ పరిస్థితులను తెలుసుకో వాలన్నారు. సింగరేణి కార్మికుల హక్కులను కాలరాసిన టీబీజీకేఎస్‌కు లాభాల వాటా గురించి మాట్లాడే హక్కులేదన్నారు. ఇప్పటికైనా చీప్‌ట్రిక్స్ మానుకోవాలని అన్నారు. సింగరేణి సంస్థలో రాజకీయజోక్యం వద్దని, కొత్తప్రాజెక్టులు తీసుకురావాలన్నారు. సీఐటీయూ, హెచ్ఎంఎస్‌లు పనికిమాలిన సంఘాలని, కార్మికులకు ఆరెండు యూనియన్లు చేసిందేంటో చెప్పాలన్నారు. అన్ని కార్మికసంఘాలు తమకు సహకరించాలని, కార్మికులకు న్యాయం జరిగేలా పనిచేస్తామన్నారు. ఈ విలేకరుల సమావేశంలో మణుగూరు ఏరియా బ్రాంచి సెక్రెటరీ వై.రాంగోపాల్, మేకల ఈశ్వర్, రామనర్సయ్య, పుల్లారావు, సురేందర్, నాగరాజు, కుమారస్వామి, రవికుమార్, కిషోర్‌బాబు, సందీప్, సుధాకర్ పాల్గొన్నారు.

## మొక్కలు నాటి బాధ్యతగా సంరక్షించాలి

డిఎల్‌పిఓ సుధీర్ కుమార్

పినపాక, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త

ప్రతి ఒక్కరూ రోడ్డుకు ఇరువైపులా, తమ పరిసరాల్లో మొక్కలు నాటి బాధ్యతగా వాటిని సంరక్షించాలని డిఎల్‌పిఓ సుధీర్ కుమార్ సూచించారు. ఈ సందర్భంగా ఆయన ఎంపిఓ వెంకటేశ్వరరావుతో కలిసి బుధవారం మండల పరిధిలోని భూపాలపట్నం, పినపాక, సీతంపేట, దుగినేపల్లి, వెంకటరావుపేట, జగ్గారం, సీతారాంపురం గ్రామ పంచాయతీల్లో పర్యటించి రోడ్డుకు ఇరువైపులా నాటిన మొక్కలు పరిశీలించారు. గ్రామ పంచాయతీలో తయారు చేసే కంపోస్టును పరిశీలించారు. కలెక్టర్ ఆదేశాలనుసారం నీరునిల్వ ఉండే ప్రతి చెరువులో ధర్మకోట్ షీట్ల సాయంతో సత్యనారాయణ స్వామి మొక్కలు వదలాలని సూచించారు. ఇలా మొక్కలు వేయడం వల్ల నీరు శుద్ధి అవుతుందని ఆయన తెలిపారు. 23 గ్రామ పంచాయతీల్లో ఉన్న చెరువుల పరిధిలో కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రటరీలు, పంచాయతీ సిబ్బంది. స్థానికులు పాల్గొన్నారు.

## పినపాక ఎంఇఓగా నాగయ్య

పినపాక, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త



పినపాక మండల విద్యాశాఖాధికారిగా ఇ.బయ్యారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగయ్య బుధవారం బాధ్యతలు స్వీకరించారు. జిల్లా విద్యాశాఖాధికారి సంబంధిత నియామక ఉత్తర్వులను జారీ చేశారు ఇప్పటి వరకు ఇంఛార్జి మండల విద్యాశాఖాధికారిగా వీరాస్వామి విధులు నిర్వహించారు. మండల కేంద్రంలో గల మండల విద్యావనరుల కేంద్రం కార్యాలయంలో నాగయ్య ఎంఇఓగా బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండల పరిధిలో గల పాఠశాలలో ప్రస్తుత విద్యాబోధన స్థితి గతులను పరిశీలించి విద్యార్థులకు విలువలతో కూడిన మెరుగైన విద్యాబోధన అందించే దిశగా తనవంతు పాత్ర పోషిస్తానని నాగయ్య అన్నారు. మండల విద్యాధికారిగా నియమితులైన నాగయ్యకు పలు ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

## సంపూర్ణ స్వచ్ఛతా వారోత్సవాలు

- మణుగూరు ప్రభుత్వ ఐటీఐ విద్యార్థుల ర్యాలీ


మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 25 :



సంపూర్ణ స్వచ్ఛతా వారోత్సవాలలో భాగంగా మణుగూరు ప్రభుత్వ ఐటీఐ విద్యార్థులు బుధవారం ముత్యాలమ్మ నగర్‌లో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని కళాశాల ప్రిన్సిపాల్ బి.ప్రభాకర్ ప్రారంభించి మాట్లాడారు. కేంద్రప్రభుత్వం చేపట్టిన సంపూర్ణ స్వచ్ఛతా వారోత్సవాల్లో కళాశాల నందు వారంరోజులు పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. ప్రతిఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సంపూర్ణ స్వచ్ఛభారత్ లక్ష్యమనే నినాదంతో పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐటీఐ ట్రెనింగ్ ఆఫీసర్ జి.రవి, సూరింటెండెంట్ టి.ఎన్.జ్యోతిరాణి, ఏటీవోలు జీవీ.కృష్ణారావు, మయ్యా శ్రీనివాసరావు, వేణుగోపాల్‌నాయుడు, సీనియర్ అసిస్టెంట్ సయ్యద్ ఇష్రార్, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అపరిచిత వ్యక్తులు కనిపిస్తే సమాచారం ఇవ్వాలి: డిఎస్పీ

కరకగూడెం,ప్రభాతవార్త:



మండల పరిధిలోని రేగళ్ల గొత్తికోయ గ్రామాన్ని మణుగూరు డిఎస్పీ రవీందర్‌రెడ్డి,ఏడూళ్ల బయ్యారం సిఐ వెంకటేశ్వర్లు,కరకగూడెం ఎస్ఐ రాజేందర్ బుధవారం సందర్శించారు.ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ. .గ్రామంలో కొత్త వ్యక్తులకు ఆశ్రయం కల్పించ వద్దన్నారు. ప్రజలు మావోయిస్టులకు సహకరించి భవిశ్యత్తును నాశనం చేసుకోవద్దన్ని తెలిపారు.అపరిచి త వ్యక్తుల మాటలు నమ్మవద్దని,అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## టీబీజీకేఎస్ నిరసన ఆందోళన

మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 25 :



సింగరేణి సంస్థ 2023-24 సంవత్సరం లాభాలవాటా చెల్లింపులో కార్మికులకు జరుగుతున్న అన్యాయంపై మణుగూరు ఏరియా టీబీజీకేఎస్ బ్రాంచి కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ఏరియా జీఎం కార్యాలయం ముందు నిరసన ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఏరియా ఎస్వోటూ జీఎం డి.శ్యాంసుందర్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్రాంచి వైస్‌ప్రెసిడెంట్ నాగెల్లి వెంకటేశ్వర్లు, ఇజ్రాయిల్, బంగారి పవన్‌కుమార్, ఏడుకొండలు, ఇమ్రాన్, రమేష్‌బాబు, రేవన్, సమర్పన్, వినయ్, శ్రీనివాస్, జోత్స్నా, సుప్రియ, లావణ్య, సుజాత, కౌర్, శహనర్, మణెమ్మ, ఈశ్వరమ్మ, హేమలత పాల్గొన్నారు.

## ప్రసస్థా యాప్‌పై అవగాహన

మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 25 :



మణుగూరు మండల కేంద్రంలోని జడ్పీ కోఎడ్యుకేషన్ హైస్కూలు నందు బుధవారం ప్రభుత్వ, ప్రైవేటు, గురుకుల తదితర పాఠశాలల ఉపాధ్యాయులకు దివ్యాంగ పిల్లలను స్క్రీనింగ్ పరీక్షద్వారా గుర్తించేందుకు రూపొందించిన ప్రసస్థా యాప్‌పై ఎంఈవో వీరస్వామి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు నోడల్ అధికారి స్వర్ణజ్యోతి, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీలత, నాగశ్రీ, యశోధ, ప్రత్యేక విషయ నిపుణులు నాగశ్రీ, శ్యానాయక్, క్లస్టర్ రిసోర్స్ పర్సన్‌లు, ఎంఐఎస్ కోఆర్డినేటర్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రం కోసం రేకుల ఇల్లు

కరకగూడెం,ప్రభాతవార్త:

మండల పరిధిలోని పద్మాపురం గ్రామ పంచాయితీలోని నీలాద్రిపేట (ఆదివాసీ)గ్రామంలో గుడ్‌క్లాస్ మరియు సహస్ర గ్రూప్ హైదరాబాదు వారిసౌజన్యంతో ఆధార్ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు తోలెం రమేష్ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కేంద్రథం కోసం రేకుల ఇంటిని ఏర్పాటు చేసి బుధవారం ప్రారంభించారు..ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ రాజమణి,అంగన్‌వాడీ సిబ్బంది,తధితరులు పాల్గొన్నారు..

## సింగరేణి హెల్త్‌క్యాంపులు

మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 25 :



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా సేవాసమితి, వైద్యవిభాగం సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని శ్రీవిద్యా భ్యాస ఎడ్యుకేషనల్ ఛారిటీట్రస్ట్, శ్రీసత్యసాయి దివ్యాంగుల పాఠశాల, అశ్వాపురం మండలంలోని ఆరీఫాలండ్‌రోష్నీ వృద్ధాశ్రమం నందు హెల్త్‌క్యాంపులు నిర్వహించారు. ఈహెల్త్‌క్యాంపుల్లో డాక్టర్ శేషగిరిరావు 116మందికి వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అనంతరం పరిసరాల పరిశుభ్రతపై, సీజనల్ వ్యాధులపట్ల అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏరియా డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్, వైద్యసిబ్బంది రత్నకుమారి, నాగసాయి, శ్రీకళ్యాణ్, రామారావు, కోఆర్డినేటర్ మారేశ్వరరావు, యూసఫ్, జగన్మోహన్‌రెడ్డి, మెహరాజ్ పాల్గొన్నారు.

## పినపాక ఎమ్మెల్యే పాయంను కలిసిన ఏఈవోలు

మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 25 :



మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజాభవన్ నందు బుధవారం పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును వ్యవసాయ విస్తరణ అధికారులు (ఏఈవోలు) కలిశారు. మణుగూరు సబ్‌డివిజన్ పంట సర్వేలో క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలపై ఎమ్మెల్యే పాయంకు వినతిపత్రం అందజేశారు. పినపాక నియోజకవర్గంలో 17మంది ఏఈవోలు మాత్రమే ఉన్నారని, 1,65,000 ఎకరాలకు సంబంధించిన డేటా సేకరించడం అసాధ్యమని అదనంగా మరో 17మంది ఏఈవోలను నియమించాల్సిందిగా, గ్రామస్థాయిలో డిజిటల్‌క్రాప్ సర్వే కొరకు సహాయకులను ఏర్పాటుచేయాలని వినతిపత్రంలో పేర్కొన్నట్లు తెలిపారు. వ్యవసాయ విస్తరణ అధికాలు తదితరులు పాల్గొన్నారు.

## కరపత్రాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే పాయం

మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 25 :



మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజాభవన్ నందు బుధవారం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) ఆధ్వర్యంలో ఈ నెల 26, 27 తేదీల్లో నిర్వహిస్తున్న పాత్రికేయుల శిక్షణా తరగతుల కరపత్రాన్ని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు కె.అనిల్‌రెడ్డి, సీహెచ్.శ్రీనివాస్, పి.సూరిబాబు, జి.వెంకటేశ్వర్లు, బి.రాజేందర్, దామల్ల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## సోలార్ కాంట్రాక్టు కార్మికులకు బోనస్ ప్రకటించాలి

ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు ప్రకటించిన రూ.5వేల బోనస్‌ను సోలార్ కాంట్రాక్టు కార్మికులకు ప్రకటించాలని సిఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి అబ్దుల్ నబి డిమాండ్ చేశారు. బుధవారం సోలార్ ప్రాజెక్టు వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ..కేంద్ర ప్రభుత్వం జీవో ప్రకారం కార్మికులకు వేతనాలను చెల్లించాలని అన్నారు. టెక్నీషియన్‌లను రాత్రి సమయాలలో గస్తీ పనులను చేయిస్తున్నారని, హెల్పర్లను మెయిన్ గేట్ వద్ద వాచ్‌మెన్‌లగా విధులు నిర్వహింపచేయిస్తున్నారని వెంటనే విరమించుకోవాలని పేర్కొన్నారు. కార్మికులకు ఆగష్టు మాసం వేతనంను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. సెప్టెంబర్ నెల ఇండస్ట్రీయల్ కాంట్రాక్టు కార్మికుల సమస్యలపై సీఐటీయూ సర్వేలు, కార్మికుల సంతకాలు సేకరణ చేస్తుందన్నారు. ఈ నెల 28న సర్వేల్లో వచ్చిన సమస్యలపై జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద 30న హైదరాబాద్ కమిషనర్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్మికులందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తాళ్లూరి కృష్ణ, ప్రేమ్ పాల్గొన్నారు.

## పీడీఎస్‌యూ యాభై వసంతాల ప్రచార పోస్టర్ల ఆవిష్కరణ

ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:



పీడీఎస్‌యూ ఆవిర్భవించి అక్టోబర్ 12, 13 తేదీలతో యాభై వసంతాలు పూర్తికావస్తున్న సందర్భంగా బుధవారం ప్రభుత్వ డిగ్రీకళాశాలలో ఆవిర్భావ వేడుకల ప్రచార పోస్టర్లను పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జె.గణేశ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ పోరాటం నక్సల్బరీ, శ్రీకాకులం గిరిజనుల పోరాటాల ప్రేరణతో, జాతీయ ఉద్యమ నాయకులు స్ఫూర్తితో శాస్త్రీయ విద్యాసాధనకై సమసమాజ స్థాపనే లక్ష్యంగా పీడీఎస్‌యూ 1974 అక్టోబర్ 12,13 తేదీలలో ప్రథమ మహాసభను జరిపి పీడీఎస్‌యూ నిర్మాణం చేపట్టారని అన్నారు. ఉస్మానియా యూనివర్సిటీలో అనుభౌతిక శాస్త్రం గోల్డ్ మెడల్ సాధించిన జార్జిరెడ్డి నాటి క్యాంపస్ పరిస్థితులను సమాజ స్థితిగతులను అధ్యయనం చేసి పీడీఎస్‌యూను స్థాపించగా జార్జిరెడ్డి మరణానంతరం జంపాల చంద్రశేఖర్ ప్రసాద్ విప్లవ విద్యార్థి ఉద్యమాన్ని రాష్ట్ర మంతా విస్తరించి ఉస్మానియా యూనివర్సిటీ కేంద్రంగా ఉద్యమాన్ని ప్రారంభించారని తెలిపారు. నాటికి నేటికి పరిస్థితులు రూపాలు మారేయే తప్ప విద్యారంగ సమస్యలు సమాజంలో అసమానతలు కొనసాగుతూనే ఉన్నాయన్నారు. విద్యారంగ సమస్యలపై సమస్యల పరిష్కారానికై పీడీఎస్‌యూ నాటి నుంచి నేటి వరకు ఉద్యమాలు చేస్తూనే ఉందని ఫలితంగా ఎన్నో సమస్యలను పరిష్కరించుకోగలిగామన్నారు. విద్యార్థులు ప్రగతిశీల భావాలతో సమాజంలో అణచివేత దోపిడిలను తిప్పికొట్టాలని అందుకు ఉద్యమాలకు సిద్ధమవ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కె.ప్రశాంతి, వి.వివేక్, పవన్, గౌతమి, నవీన్, సంజయ్ పాల్గొన్నారు.

## టీపీసీసీ అధ్యక్షున్ని కలిసిన డా.రవి

ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:



నూతనంగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా బాధ్యతలను స్వీకరించిన మహేశ్‌కుమార్ గౌడ్‌ను జిల్లా కాంగ్రెస్ కమిటీ ఎస్టీ సెల్ ఛైర్మెన్, జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు డా.జి. రవికుమార్ మర్యాదపూరకంగా కలిసి శాలువా, పుష్పగుచ్ఛం అందజేసి సన్మానం చేశారు. బుధవారం హైదరాబాద్‌లో పీసీసీ ఛీఫ్‌ను కలసిన ఆయన రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అయ్యేందుకు మహేశ్‌కుమార్ గౌడ్ నేతృత్వంలో జిల్లాలో తన వంతు కృషి చేస్తానని అన్నారు. రానున్న స్థానికి సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పీసీసీ ఛీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ నాయకత్వంలో విజయకేతం ఎగరవేయడం ఖాయమని స్పష్టం చేశారు. జిల్లా,నియోజవర్గ స్థాయిలో పార్టీ ఆదేశానుసారంగా తన వంతు బాధ్యతను నిర్వహిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు నల్లపు దుర్గా ప్రసాద్, పసిక తిరుమల్ తదితరులు పాల్గొన్నారు.

## జీఎం కార్యాలయం ఆవరణలో స్పెషల్ క్యాంపెయిన్ 4.0

ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:



స్పెషల్ క్యాంపెయిన్ 4.0 కార్యక్రమంలో బాగంగా జీఎం కార్యాలయంలోని ఎటిబి సెల్ ఆవరణలో పిచ్చి మొక్కల ను, చెత్తాచెదారాన్ని జీఎం జాన్ ఆనంద్, ఏరియా స్థాయి అధికారులు శుభ్రం చేశారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ 16 నుంచి 30తేదీ వరకు ప్రిపరేషన్ ఫేస్‌లో బాగంగా పనిస్థలాలలో పరిసరాల పరిశుభ్రత, కార్యాలయాలు, కార్మికవాడల సుందరీకరించడం కార్యక్రమాలను చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటూ జీఎం బొల్లం వెంకటేశ్వర్లు, డీజీఎం పర్సనల్ జీవి మోహన్‌రావు, జీడీఎం సివిల్ రవికుమార్, గుర్తింపు సంగం ఫిట్ కార్యదర్శి కిశోర్, ఐఎన్‌టియూసీ వైస్‌ప్రెసిడెంట్ జె.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## అంగన్వాడీ చుట్టూ వర్షం నీరే

ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:



మండలంలోని బొల్లి నగర్ పంచాయితీలో గల అంగన్వాడీ కేంద్రం వర్షం పడితే చాలు భవనం చుట్టూ వర్షం నీరు భారీగా వచ్చి చేరుతుంది. మోకాళ్ల లోతులో వర్షం నీరు వచ్చిచేరుతుండటంతో చిన్నారులు ఇళ్లకు వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. భవనం చుట్టూ ఇదే పరిస్థితి ఉండటంతో అంగన్వాడీ సిబ్బంది సైతం పిల్లలను ఇళ్లకు పంపేందుకు తీవ్ర అవస్థలను పడుతున్నారు. వర్షం నీరు భారీ వచ్చి చేరుతుండటంతో నీళ్లలో విషపురుగుల సైతం చేరుతుండటంతో చిన్నారులకు ఏదైనా అపాయం జరిగితే పరిస్థితి ఏంటని తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. ఇదే విషయమై స్థానిక సర్పంచ్‌కు, కార్యదర్శికి పలుమార్లు విన్నవించినా ఫలితం లేదని సిపిఐటియూ నాయకులు అబ్దుల్ నబి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా పాలకులు, అధికారులు స్పందించాలని లేని పక్షంలో సంఘం ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తామన్నారు.

## విద్యార్థులు ఎంచుకునే లక్ష్యంపై అవగాహన కలిగి ఉండాలి

ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:



విద్యార్థులు తమ ఉజ్వల భవిష్యత్తుకు విద్య ఎంతో అవసరమని ఇల్లెందు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ రామ లింగేశ్వర్‌రావు అన్నారు. బుధవారం కళావాలలో విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ క్లాసులను నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తాను ఎంచుకునే లక్ష్యంపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలన్నారు. లక్ష్యసాధనకు కెరీర్ గైడెన్స్ ఎంతో అవసరమని అందుకు కళాశాలల్లో అధ్యాపకులు చెప్పే అంశాలను పాటించాలని సూచించారు. ఈ తరగతుల్లో భౌతిక శాస్త్ర సీనియర్ అధ్యాపకుడు వీరభద్రం మాట్లాడుతూ విద్యార్థులు ఎంచుకునే విద్యను బట్టి వాటి ద్వారా వచ్చే ఉద్యోగాలను వివరించారు. బ్యాంకింగ్, రైల్వే, టీచర్, గ్రూప్స్ తదితర ఉద్యోగాలన సాధించేందుకు ఎలా సన్నద్ధమవ్వాలో విద్యార్థులకు తెలియజేశారు. విద్యార్థులు ఎంచుకున్న లక్షాన్ని అధిగమించేంత వరకు విశ్రాంతి లేకుండా కృషి చేసినప్పుడే నేటి పోటీ ప్రపంచంలో లక్ష్యాన్ని సాధించగలమన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ పలువురు అధ్యాపకులను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారి తోర్తి జాన్ తదతరులు పాల్గొన్నారు.

## మహాధర్నాను జయప్రదం చేయండి

గుండాల, ప్రభాతవార్త:

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా జాతీయ కమిటీల పిలుపులో బాగంగా రెండు ఇఫ్టూ సంఘాల ఆధ్వర్యంలో తలపెట్టిన సెప్టెంబర్ 30 హైదరాబాద్ మహాధర్నాను జయప్రదం చేయాలని ఇఫ్టూ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.సారంగపాణి పిలుపునిచ్చారు. గుండాల సెంటర్లోని కేజీబీవి సెంటర్లో మహాధర్నా పోస్టర్లను ఆవిష్కరించి మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, 3నేర చట్టాల సవరణను రద్దు చేయాలని కార్మికులకు హైపవర్ వేతనాలను అమలు చేయాలని నిర్వహించతలపెట్టిన ధర్నాను కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. నాయకులు లాలు, మానాల ఉపేందర్, నాగేశ్, నర్సన్న, రవి, కవిత, శైలజ, లాలయ్య, వెంకటేష్వర్లు, చంద్య, దేవేందర్, కృష్ణ, సీతయ్య, విజయ్ తదితరులు పాల్గొన్నారు.




## వాస్తవ లాభాలలో కార్మికులకు 33 శాతం అందించాలి

ఇల్లెందు, ప్రభాతవార్త:



సింగరేణి 2023-24 సంవత్సరంలో సాధించిన వార్షిక లాభాలలో కార్మికులకు వాస్తవ లాభాలలో 33శాతం ప్రకటించాలని టీబీజీకేఎస్ ఏరియా బ్రాంచి ఉపాధ్యక్షుడు జాఫర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం ఏరియా జీఎంకు లాభాల వాటాపై కార్మికులకు చెల్లించాల్సిన వాటాపై వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి సింగరేణికి నికర లాభాలు రూ.4701 కోట్లు వచ్చాయని ప్రకటించారని తెలిపారు. ఈ నికర లాభాల్లో కార్మికులకు 33శాతం వాటాకు గాను రూ.1550 కోట్లు చెల్లించాల్సి ఉండగా కేవలం రూ.796 కోట్లను చెల్లిస్తామని ప్రకటించడం హాస్యాస్పదమన్నారు. లాభాల వాటా ప్రతి కార్మికుడికి రూ.1.90లక్షలు వస్తాయని ప్రకటించారని నికర లాభాల ప్రకారం ప్రతి కార్మికుడికి రూ.4లక్షలు చెల్లించాల్సి ఉంటుందని అన్నారు. సింగరేణి సంస్థ సాధించిన నికర లాభాల్లో గతంలో వలే లాభాల వాటాను కార్మికులకు పంపిణీ చేయాలని అభివృద్ధి పేరుతో రూ.2289 కోట్లను పక్కకు పెట్టడం సరికాదన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం, సింగరేణి సంస్థ కార్మికులకు నికర లాభాల్లో 33శాతం కార్మికులకు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం డిప్యూటీ జనరల్ సెక్రటరీ సుదర్శన్ రంగనాథ్, పార్టీ ఫౌండర్ దిండిగాల రాజేందర్, పట్టణ ఉపాధ్యక్షుడు అబ్దుల్ నబీ, గిన్నారపు రాజేష్, లలిత్‌పాస్ తదితరులు పాల్గొన్నారు.

## పేదల కోసం ప్రాణాలను సైతం లెక్కచేయని నేత పాషన్న

గుండాల, ప్రభాతవార్త:



భూమి, భుక్తి విముక్తికై గోదావరి లోయ పోరాటాల్లో పేద ప్రజల పక్షాన నిలబడి ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన మహానేత ముక్తార్ పాష అని ఎన్డీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఊక్లా అన్నారు. బుధవారం ముక్తార్ పాషా స్వగృహంలో ఆయన 4వ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసినాయకులు నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంత ఉద్యమాలకు పునాది వేసిన నాయకుడని అన్నారు. పిన్న వయస్సులోనే విప్లవ ఉద్యమాలకు ఆకర్షితుడై విద్యార్థి ఉద్యమాల్లో కీలక భూమిక పోషించి కేంద్ర కమిటీ నాయకుడి స్థాయికి ఎదిగారని పేర్కొన్నారు. జీవన ప్రస్థానంలో దశాబ్ద కాలం పాటు ఖమ్మం, వరంగల్ ఏజెన్సీ ప్రాంతాలతో పాటు అనేక ప్రాంతాల్లో పేదల పక్షాన చేసిన ఉద్యమాల్లో ఆయన ముందుండి నడిపారని అన్నారు. పాష ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఈ సదర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు బి.రామ్‌సింగ్, కొమరం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

### టేకులపల్లి ఎస్ఐ పి సురేష్

టేకులపల్లి, ప్రభాతవార్త, సెప్టెంబర్ 25:



యువత గంజాయి, మదక ద్రవ్యాలు, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని టేకులపల్లి ఎస్ఐ పీ సురేష్ తెలిపారు. టేకులపల్లి మండల కేంద్రంలో బుధవారం మత్తు పదార్థాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించి మాట్లాడారు... గంజాయి, మత్తు పదార్థాల వలన అనేక ఆర్థిక సమస్యలు, చట్టపరమైన సమస్యలు ఎదుర్కొవలసి వస్తుందని అన్నారు. గంజాయిపై ఎలాంటి సమాచార ఉన్న 100కి కాల్ చేసి సమాచారం ఇవ్వాలని వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ఇంట్లో పిల్లల ప్రవర్తనలో మార్పు తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు.

# జిల్లా స్థాయి క్రీడలకు చీపురుగూడెం పాఠశాల విద్యార్థులు

దమ్మపేట రూరల్ ,సెప్టెంబర్ 25 ప్రభాతవార్త :

మండల పరిధిలోని చీపురుగూగెం ఆశ్రమ బాలుర ఉన్నతపాఠశాల విద్యార్థులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో గురు, శుక్ర వారాలలో జరగనున్న క్రీడలకు ఎంపిక కాబడ్డారు. జిల్లా కేంద్రంలోని ప్రకాశం స్టేడియంలో జరిగే జిల్లా స్థాయి క్రీడలలో పాల్గొంటారు. గత రెండు రోజుల క్రితం పట్టణంలోని టి.టి.డబ్ల్యు.ఆర్.ఎస్ .పాఠశాల క్రీడా ప్రాంగణంలో నిర్వహించిన జోనల్ స్థాయి క్రీడలలో చీపురుగూడెం క్రీడాకారులు అత్యంత ప్రతిభ కనబరచి బహుమతులు సాధించారని చీపురుగూడెం ప్రధాన ఉపాధ్యాయురాలు డి. సునీత తెలిపారు.అశ్వారావుపేట ,దమ్మపేట మండలాల నుండి దాదాపుగా 400 మంది విద్యార్థులు ఈ జోనల్ స్థాయి క్రీడలలో



పాల్గొనగా చీపురుగూడెం నుండి కేవలం 30 మంది క్రీడాకారులు మాత్రమే పాల్గొన్నారు. కాగా వారిలో 22 మంది జిల్లా స్థాయి క్రీడలకు ఎంపిక కావడం హర్షించదగిన విషయం గా పి.ఇ.టి. బాపనమ్మ, వీరభద్రం లు పేర్కొన్నారు. ఈ విష యమై ఎంపిక కాబడిన విద్యార్థులను పాఠశా లలో ప్రధాన ఉపాధ్యాయురాలు ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. జిల్లా స్థాయి క్రీడలలో కూడా మంచి ప్రతిభను కనబరచి విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవాలని పాఠశాల ఉపాధ్యాయ బృందం ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో హెచ్ ఎం సునీత తో పాటుగా ఎస్.ఒ.బి. గోపాలరావు, పి.ఇ.టి, పి.ఇ.డి, ఉపాధ్యాయ సిబ్బంది ఉన్నారు.






## దమ్మపేటలో బిజెపి సభ్యత్వ నమోదు పండుగ

దమ్మపేట, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త:

మండల కేంద్రం దమ్మపేటలో బుధవారం బిజెపి సభ్యత్వ నమోదు పండుగ కార్యక్రమాన్ని నిర్వహించారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ పిలుపు మేరకు దీన్‌దయాల్ ఉపాధ్యాయ పుట్టినరోజు సందర్భంగా పార్టీ సమర్పన దినస్ చేయాలని ఇచ్చిన పిలుపు మేరకు ఈ కార్యక్రమం జరిపారు. ఈ నేపథ్యంలో మొండివర్రెకు చెందిన పలువురు కూచి ప్రసాద్ నాయకత్వంలో పార్టీలో చేరగా వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. అనంతరం నాయకులు దారా నాగేశ్వరరావు, ఉడతనేని విశ్వేశ్వరరావులు మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలకు, అభిమానులకు ప్రతీ ఒక్కరికి బిజెపి సభ్యత్వ నమోదు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బజ్జూరు శ్రీను, పల్లపు వెంకటేశ్వరరావు, గూడ ముత్యాలరావు, కారం రత్నకుమారి, సున ం మేరీ, నాగుల చందు, పసుపులేటి నాగరాజు, లక్ష్మణరావు, గుప్త, మల్లికార్జునరావు, సీతారాములు, పోలయ్య తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి వాలీబాల్ పోటిలకు ఎంపికైన గీతాంజలి విద్యార్థి

దమ్మపేట,ఏజెన్సీ,సెప్టెంబర్ ,25,ప్రభాతవార్త ;

స్థానిక గీతాంజలి ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో పదవ తరగతి చదువుతన్న విద్యార్థి వీరశంకర్ జిల్లాస్థాయి ఎస్ జి ఎఫ్ వాలీబాల్ పోటిలకు ఎంపికయ్యాడు.ఈసందర్భంగా ప్రిన్సిపాల్ మేడిది వెంకట రత్నం విద్యార్థికి అభినందన కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈకార్యక్రమానికి మాజీ వైస్ ఎంపిపి హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిలాస్థాయి వాలీబాల్ పోటిలకు ఎంపికైన వీరశంకర్‌ను అభినందిస్తూ విద్యార్థులు చదువుతో పాటు క్రిడారంగలలో రాణించాలని,ప్రతి విద్యార్థిలో ఎదో ఒక నైపుణ్యం దాగి ఉంటుందని దానిని వెలికితీసి ఆయా రంగాలలో నిష్ణాతులుగా తయారుచేయటంలో గీతాంజలి స్కూల్ ముందు ఉంటుందన్నారు.అలాగే ప్రతి విద్యార్థి,విద్యార్థినిలు ఆటలలో పాల్గోనలని ఆటల వల్ల కలిగే లాభాలను వివరించారు.అలాగే పిఈటి నాగబాబుని అభినందించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు,విద్యార్థిని,విద ్యార్థులు పాల్గోన్నారు.

## ఆయిల్ ఫాం గ్రోవర్స్ సొసైటీ పోస్టర్ ఆవిష్కరణ



అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త:

ఆయిల్‌ఫాం గ్రోవర్స్ సొసైటీ అశ్వారావుపేట జోన్ ద్వితీయ వార్షికోత్సవానికి సంబంధించిన పోస్టర్‌ను బుధవారం ఆవిష్కరించడం జరిగింది. ఈ మేరకు సొసైటీ అధ్యక్ష, కార్యదర్శులు తుంబూరు మహేశ్వరరెడ్డి, కొక్కెరపాటి పుల్లయ్యలు మాట్లాడుతూ పామాయిల్ సాగు పెంపుదల, సాగులో ఎదురయ్యే సమస్యల పరిష్కారం, సాగు దారుల సంక్షేమం నేపథ్యంలో ఉనికిలోకి వచ్చిన తెలంగాణ ఆయిల్‌ఫెడ్ అశ్వారావుపేట జోన్ ఆయిల్‌ఫాం గ్రోవర్స్ సొసైటీ ద్వితీయ వార్షికోత్సవాన్ని విజయవంతం చేయాలని కోరారు. జాతిపిత మహాత్మగాంధీ గ్రామ స్వరాజ్యం స్ఫూర్తితో ఆయన జన్మదినం అక్టోబర్ 2న ఈ సొసైటీ ఏర్పాటు అయిందన్నారు. ద్వితియ వార్షికోత్సవానికి స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ముఖ్య అతిధిగా హాజరౌతారని తెలిపారు. కావున ప్రతీ సాగుదారుడు పార్టీలకు అతీతంగా హాజరై ద్వితీయ వార్షికోత్సవాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బండి చెన్నారెడ్డి, తుమ్మ రాంబాబు, ఆల నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి పోటీలకు బిసి బాలుర విద్యార్థులు ఎంపిక

అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త:



స్థానిక బిసి గురుకుల పాఠశాల విద్యార్థులు జిల్లా స్థాయి క్రీడలకు ఎంపిక కావడం జరిగింది. దమ్మపేటలో జరిగిన జోనల్ స్థాయి క్రీడా పోటీల్లో బిసి పాఠశాల విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబర్చి జిల్లా స్థాయికి ఎంపిక కావడం జరిగింది. పోటీల్లో పాల్గొన్న అండర్ 17 ఖోఖో మరియు కబడ్డీ విభాగాలలో మరియు అథ్లెటిక్స్‌లో కె అశోక్ కుమార్, ఎ చరణ్ తేజ, నాగ చైతన్య, కె రోహిత్, కార్తీక్, హర్ష నాయక్‌లు జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక కావడం జరిగింది. వీరిని పాఠశాల ప్రిన్సిపాల్ రేణుక రాణి, పిఇటి వసంత్, సిబ్బంది అభినందించారు.

## జిల్లా యువజనోత్సవాల్లో పాల్గొన్న ఎజి విద్యార్థులు



అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త:

జిల్లా కేంద్రం కొత్తగూడెంలో జరిగిన యువజనోత్సవాల్లో స్థానిక వ్యవసాయ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు. దాదాపు 40 మంది విద్యార్థులు వివిధ పోటీల్లో పాల్గొని ప్రతిభ కనబర్చారు. ఈ పోటీల్లో వ్యాసరచన పోటీల్లో లిఖిత ప్రథమ బహుమతి, యాస్మిన్ తృతీయ బహుమతి, గ్రూప్ డ్యాన్స్‌లో ప్రథమ బహుమతి, గ్రూప్ సాంగ్‌లో ద్వితీయ బహుమతి, బయోకెమికల్ యూనిట్ ద్వితీయ బహుమతి, డిక్లమేషన్‌లో శ్రీహర్షిత ద్వితీయ బహుమతి సాధించారు. ప్రతిభా పాటవాలు చూపిన విద్యార్థులను డీన్ హేమంత్ కుమార్ అభినందించారు. బోధన సిబ్బంది డాక్టర్ పావని, రెడ్డిప్రియ, రమేష్, జగదీష్‌లు విద్యార్థులను సమన్వయ పరిచి కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## మృతులకు నివాళులు అర్పించిన తాటి

దమ్మపేట,ఏజెన్సీ,సెప్టెంబర్ ,25,ప్రభాతవార్త ;

మండల పరిధిలోని బూరుగు గుంపు గ్రామానికి చెందిన సున్నం అనూష,కట్టం నాగశ్రీ మంగళవారం పిడుగుపాటుకు గురై మృతి చెందారు.బుధవారం అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు బూరుగు గుంపులోని వారి నివాసానికి వెళ్ళి వారి మృత దేహలకు పూలమాలవేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిజేశారు.ఈకార్యక్రమంలో కారం శ్రీరములు,కట్టం యర్రప్ప,ఊకే వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## జోనల్ పోటీల్లో ప్రతిభ చాటిన మైనార్టీ విద్యార్థులు

అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త:



జోనల్ స్థాయిలో జరిగిన క్రీడా పోటీల్లో స్థానిక ముస్లిం మైనార్టీ బాలికల పాఠశాల విద్యార్థులు మంచి ప్రతిభ కనబర్చారని ప్రిన్సిపాల్ సంగీత తెలిపారు. అథ్లెటిక్ విభాగంలో 10 బహుమతులు, కబడ్డీ, ఖోఖోలో బహుమతులు సాధించారని అన్నారు. జిల్లా స్థాయిలో జరిగే పోటీల్లో కూడా ప్రతిభ కనబర్చి గుర్తింపు సాధించాలని పేర్కొన్నారు.

## ఆరు గ్యారంటీలు అమలులో పేదలకు వర్తించే పథకాలకు అమలు ప్రాధాన్యత ఇవ్వాలి

**సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు**

**వైరా, సెప్టెంబర్25,ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాల్సిన ఆరు గ్యారంటీలు అమలులో పేదలకు వర్తించే పథకాలకు అమలు ప్రాధాన్యత ఇవ్వాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు అన్నారు. బుధవారం వైరా మండలం రెబ్బవరంలో జరిగిన సిపిఎం గ్రామ మహాసభలు ప్రారంభం సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీలు వ్యవసాయ కూలీలకు అందించే రూ.12వేలు పథకం, గృహ నిర్మాణ పథకం, వితంతవులు, వృద్ధులు, వికలాంగులు, పింఛన్లు మంజూరు, పెంపుదల ఊసేలేదని అన్నారు. డబుల్ బెడ్‌రూమ్ నిర్మాణంలో దళితబంధు, ఇతర సంక్షేమ పథకాలు అమలు వైఫల్యం వలనే కెసిఆర్ ప్రభుత్వాన్ని ఎన్నికల్లో ఓడించారని కాంగ్రెస్ ప్రభుత్వం కూడా పేదలకు ప్రాధాన్యత ఇవ్వడం లేదు అన్నారు. రైతు భరోసా ఖరీఫ్ సీజన్ ముగింపుకు కూడా విడుదల చేయలేదని అన్నారు. రైతులు ఉద్యమం మేరకు రుణమాఫీ పూర్తి చేశామని ప్రకటించిన ప్రభుత్వం నాలుగు, ఐదు విడతల్లో మిగిలిన రుణమాఫీ చేస్తామని ప్రకటించడం జరిగిందని అన్నారు. ప్రజా సమస్యలు పరిష్కారం కోసం కృషి




కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం వైరా మండల కార్యదర్శి తోట నాగేశ్వరరావు, సీనియర్ నాయకులు పారుపల్లి కృష్ణారావు, సిపిఎం వైరా మండల కార్యదర్శి వర్గ సభ్యులు తూము సుధాకర్, శాఖ కార్యదర్శి తాళ్లూరి నాగేశ్వరరావు, సామినేని బాబురావు, శివాజి, రామకృష్ణ, ఉసేనీ, సతీష్, సూర్యకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అభయహస్తం, లబ్దిదారుల ఎంపిక ధృవపత్రాలు అందించిన కౌన్సిలర్ మాదినేని సునీత

**వైరా, సెప్టెంబర్25,ప్రభాతవార్త:** వైరా మున్సిపాలిటీ పరిధిలోని ఐదో వార్డులో వార్డు కౌన్సిలర్ మాదినేని సునీత చేతుల మీదుగా తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారెంటీల్లో ఒకటైన రూ.500లకు గ్యాస్ సిలిండర్ ధృవపత్రాలను వార్డులోని లబ్దిదారులకు బుధవారం అందించారు. పథకం లక్ష్యాన్ని వివరించారు. తెలంగాణ ప్రభుత్వం అభయహస్తం కార్యక్రమం ద్వారా కేవలం రూ.500లకే ఎల్‌పిజి సిలిండర్‌ను అందించాలని లక్ష్యంతో మహాలక్ష్మి పథకం అమలు చేస్తుందని, ఈ పథకం యొక్క లక్ష్యం మహిళా సాధికారిత ముఖ్యంగా దారిద్రరేఖకు దిగువన ఉన్న వారిపై ఆర్థిక భారం తగ్గించడం వారికి కాలుష్య రహిత వంట మాధ్యమానందించడం ఈ పథకం ముఖ్య లక్షణం అని మాదినేని సునీత తెలిపారు. సబ్సిడీ మొత్తం నగదు డిబిటి ఆధారిత ఆన్‌లైన్ బదిలీ ద్వారా మీ బ్యాంక్ అకౌంటులో జమ చేయబడుతుందని సిలిండర్ అందిన తర్వాత సబ్సిడీ నగదు మీ బ్యాంకు ఖాతాలో నాలుగు రోజుల్లో జమ చేయడంలో జాప్యం జరిగితే 1967 లేదా



180042500333 ఫోన్ నెంబర్ సంప్రదించాలని లబ్దిదారులు, మున్సిపాలిటీ బిల్ కలెక్టర్ ప్రభాకర్ పాల్గొన్నారు.

# మహిళలపై అత్యాచారాలను అరికట్టాలి

**- ఐద్వా మహిళా సాధికారితకు కేంద్ర చట్టం చేయాలి**

**కొణిజర్ల ,సెప్టెంబర్ 25, ప్రభాతవార్త :** అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా కొణిజర్ల మండల 8వ మహాసభ తాళ్ళపల్లి విజయ అధ్యక్షతన కొణిజర్లన శ్రీరామ ఫంక్షన్ హాల్ కొండపల్లి దుర్గాదేవి నగర్‌లో బుధవారం నిర్వహించారు. ఈ మహాసభను ప్రారంభిస్తూ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బుగ్గవీటి సరళ మాట్లాడుతూ... దేశంలో మహిళలపై నిత్యం అత్యాచారాలు పెరుగుతున్నాయని ప్రభుత్వాలు మారినా కూడా మహిళలపై జరుగుతున్న అత్యాచారాలకు అఘాయిత్యాలకు పరిష్కారం చూపడం లేదని బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మహిళలను వంటింటికే పరిమితం చేయాలనే కోణంలో మనుధర్మ శాస్త్రాన్ని ఆచరించాలని ప్రయత్నిస్తుందని ఇంటా, బయటా మహిళలు శ్రమదోపిడీకి గురవుతున్నారని, మహిళా సాధికారితకు కేంద్ర ప్రభుత్వం చట్టం తీసుకురావాలని చట్టసభల్లో 33శాతం రిజర్వేషన్లు తీసుకురావటం ద్వారా మహిళలు రాజకీయంగా ముందుకు వచ్చినప్పుడే మహిళా సమస్యలు పరిష్కారం అవుతాయని, మహిళల రక్షణకు ప్రత్యేక రాజ్యాంగ సవరణ ద్వారా రక్షణ చట్టం తేవాలని, ప్రతిరోజు దేశంలో పసి వయసుప్పు నుండి పండు ముసలి వరకు మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలను అత్యాచారాలకు పాల్పడిన వారిని అట్టి ప్రధాన కారణమైన మద్యాన్ని అశ్లీల చిత్రాలను అశ్లీల సాహిత్యాన్ని నివారించాలని, మహిళా సమస్యల పరిష్కారం కోసం అధికారిక కోసం మహిళలు ఐక్యంగా పోరాటం కొనసాగించాలని ఆమె పిలుపునివ్వడంతో పాటు పెరుగుతున్న ధరలను అరికట్టాలని మహిళలకు ప్రత్యేక పోషకాహార పదార్థాలను కేంద్ర ప్రభుత్వం రేషన్ షాపుల ద్వారా అందించాలని ఆమె డిమాండ్ చేశారు. అనంతరం సంఘం జిల్లా కార్యదర్శి మాచర్ల భారతి మాట్లాడుతూ.... కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికలలో హామీలు ఇచ్చి మహిళలను మోసం చేస్తున్నాయని వెంటనే అమలు చేయాలని రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ప్రతి మహిళకి రూ. 2,500లు ప్రతి నెలా ఇస్తానని హామీ ఇచ్చారని, హామీలిచ్చి అమలు చేయలేదన్నారు. డ్వాక్రా









గ్రూపులకు రుణాలు మాఫీ చేయాలని, కొత్తవి తిరిగి అందించడం ద్వారా స్వయం పోషకంగా మహిళల అభివృద్ధి చెందడానికి రాష్ట్ర ప్రభుత్వం రూ. 5కోట్లు రాష్ట్ర బడ్జెట్‌లో కేటాయించాలని, పేద మహిళలందరికి ఇండ్ల స్థలాలు, ఇల్లు ఇవ్వాలని, పెళ్ళి చేసుకున్న దంపతులకు కళ్యాణలక్ష్మీతో పాటు తులం బంగారం ఇస్తామని ఇచ్చిన హామీనని అమలు చేయాలని రక్తహీనతతో బాధపడుతున్న మహిళలకు ప్రభుత్వం వైద్య సాయం అందించాలని, పేద మహిళల విద్యార్థులకు ప్రభుత్వమే బాధ్యత తీసుకొని చదివించాలని ఆమె డిమాండ్ చేశారు. మహాసభ ప్రారంభంలో సంఘం జెండాను సంఘం సీనియర్ నాయకురాలు పద్మతిలకం జెండా ఆవిష్కరించి అమరవీరులందరికి పూలమాల వేసి జోహార్లు అర్పించారు. ఈ మహాసభలో ఐద్వా జిల్లా అధ్యక్షులు బండి, వైరా డివిజన్ ఇన్‌చార్జ్ మెరుగు రమణ, అధ్యక్ష కార్యదర్శులుగా బొలమాల సరోజిని, తాత పద్మ మరో 13మందితో నూతన కమిటీ ఎన్నికవగా చింతనిప్పు హేమలత, కావూరి నాగమణి, కొరవెల్లి సరోజిని, బబి ఉమాదేవి, చింతపల్లి నాగమణి, డి వెంకటనర్సమ్మ, డి నాగమణి, కాంపల్లి అప్పమ్మ, జోగు రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## చనిపోయిన వీఆర్ఏ వారసులకు ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలి

**తహశీల్దార్ తఫ్సీల్ హుస్సేన్‌కు వినతి**

**కొణిజర్ల, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న చనిపోయిన వీఆర్ఏ వారసులకు ప్రభుత్వం ఉద్యోగం కల్పించి ఆదుకోవాలని వారి వారసులు ప్రభుత్వానికి విన్నవించారు. బుధవారం స్థానిక కొణిజర్ల మండల రెవిన్యూ పరిధిలో గల పెద్దమునగాల, గోపవరం గ్రామాల్లో వీఆర్ఏలుగా పనిచేసి చనిపోయిన బొడ్డు రోశయ్య, షేక్ మహబూబ్ల వారసులైన బొడ్డు గోపాలరావు, షేక్ నైముద్దీన్‌లకు ప్రభుత్వం ఉద్యోగం కల్పించాలని తహశీల్దార్ తఫ్సీల్ హుస్సేన్‌కు వినతిపత్రాన్ని అందించారు. వారు మాట్లాడుతూ.... మా వారసులు అనారోగ్యంతో ఉన్న నాటి నుండి నేటి వరకు సంవత్సరాల తరబడి మండల తహశీల్దార్ కార్యాలయంలోనే పనిచేస్తున్నామని, కానీ నేటికి మమ్మల్ని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించకుండా కేవలం గౌరవ వేతనం ఇస్తున్నారని , అటి వేతనంతో కనీసం ఇల్లు కూడా గడవక పిల్లల్ని సరిగ్గా చదివించుకోలేని స్థితిలో ఉన్నామని, మాపై ప్రభుత్వం కనికరం చూపి ప్రభుత్వోద్యోగులుగా గుర్తించి ఆదుకోవాలని కోరారు.










## ఆరోగ్య పరిరక్షణకు క్రీడలే ప్రధానం

**ఎస్సై రాజారాం**

**కారేపలి, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త:** నేటితరం విద్యార్థులు, యువతరం టెక్నాలజీ వైపు దూసుకెలుతున్న ఈ తరుణంలో వారి ఆరోగ్య పరిరక్షణకు క్రీడలే ప్రధానమని కారేపల్లి ఎస్సై రాజారాం, వైద్యులు సామినేని రాఘవులు బుధవారం పేర్కొన్నారు. శాంతి నగర్ పాఠశాలలో 2రోజుల క్రితం జరిగిన సింగరేణి మండల స్థాయి పాఠశాల క్రీడలలో ప్రభుత్వ ఆశ్రమ, ఎయిడెడ్ పాఠశాలలోని విద్యార్థులకు నిర్వహించారు. ఈ క్రీడలను మండల విద్యాశాఖాకారి జయరాజు, నోడల్ ఆఫీసర్ శ్రీనివాసరావు, శాంతినగర్ హెచ్‌ఎం ధర్మారావు, క్రీడల సెక్రటరీ కృష్ణారావులు ప్రారంభించారు. కాగా ముగింపు కార్యక్రమాన్ని జెడ్పీహెచ్‌ఎస్ కారేపల్లి పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా కారేపల్లి ఎస్సై రాజారాం, వైద్యులు సామినేని రాఘవులు శ్రీనివాసరావులు మాట్లాడుతూ.... క్రీడలతో శారీరక దృఢత్వం, మానసిక ఉల్లాసం పెంపొందడంతో పాటు ఆరోగ్యంగా ఉండేందుకు దోహదపడుతాయన్నారు. ప్రపంచంతో పోటీ పడుతూనే ఆరోగ్యాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. శరీరానికి సరైన వ్యాయామం లేకపోతే రోగాల బారినపడే అవకాశం ఉంటుందన్నారు. గ్రామీణ ప్రాంతం నుండి ఎంతో మంది క్రీడాకారులు జాతీయ స్థాయిలో రాణిసూనత దేశానికి కీర్తి ప్రతిష్టలు తెస్తున్నారన్నారు. ఇటీవల కాలంలో పలు అంతర్జాతీయ పోటీల్లో భారతీయ క్రీడాకారులు చూపిస్తున్న ప్రతిభ వందలాది మంది విద్యార్థులకు స్ఫూర్తినిస్తుందన్నారు. ప్రతి పాఠశాలలోనూ ఆటలకు ప్రత్యేకంగా ప్రాధాన్యతనిసూనత సంబంధిత ప్రధానోపాధ్యాయులు శిక్షణ ఇచ్చేలా చూడాలని కోరారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని పీడీలు, పీఈటీలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రుణమాఫీపై ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలి

**- పేదల పక్షాన పోరాడేది కమ్యూనిస్టులే**

**కారేపల్లి, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త:** రుణమాఫీ పథకంపై రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలని సీపీఐ (ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కె నరేంద్రలు డిమాండ్ చేశారు. కారేపల్లి మండలం గాంధీనగర్ రశాఖ మహాసభ కేసగాని రాంమూర్తినత అధ్యక్షతన నిర్వహించారు. ఈ సభలో నాగేశ్వరరావు, నరేంద్రలు మాట్లాడుతూ.... నేటికి రుణమాఫీ 50శాతం కూడా పూర్తి కాలేదన్నారు. రూ. 2లక్షల పైన ఉన్న రుణాలపై స్పష్టమైన విధానం చెప్పకపోవటంతో రైతులు రుణమాఫీపై ఆందోళన చెందుతు న్నారన్నారు. ప్రభుత్వం రుణమాఫీ చేస్తుందని రైతులు రుణాలు రెన్యూవల్ చేయలేదని, దీంతో రైతులపై వడ్డీ, అపరాధ వడ్డీ భారం పెరిగిపోతుందన్నారు. పేదల పక్షాన పోరాడేది కమ్యూనిస్టులేనని చట్ట సభలలో కమ్యూనిస్టుల ప్రాతినిధ్య అవసరాన్ని ప్రజలు గుర్తిస్తుందన్నారు. శ్రీలంకలో మార్క్సిస్టులు అధికారంలోకి రావటవం శుభపరిణామన్నారు. సభ ప్రారంభం సందర్భంగా పార్టీ పతాకాన్ని ఎగరవేసి అమరులకు నివాళులర్పించారు. అనంతరం శాఖ కార్యదర్శిగా ఈసం వెంకటేశ్వర్లు (సలీం)ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వజ్జా రామారావు, పాయం లింగమూర్తి, ఈసం వెంకటేశ్వర్లు, కేసగాని ఉపేందర్, ఈసం లక్ష్మీ గలిగ వసంత, దశరథ్ పాల్గొన్నారు.



# పిల్లల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించండి

## ప్రతినెల పిల్లల బరువు తూయండి : సీడీపీవో

సత్తుపల్లి, సెప్టెంబర్ 25, (ప్రభాతవార్త):

అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే చిన్న పిల్లల ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోవాలని ప్రతి నెల పిల్లల బరువు తూసి తక్కువ బరువు ఉన్న పిల్లను గుర్తించి వారికి బలమైన ఆహార పదార్థాలను అందించాలని సత్తుపల్లి ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారిణి ఎన్ . కనకదుర్గ టీచర్లకు సూచించారు. ప్రాజెక్టు పరిధిలోని అయ్యగారిపేట సెక్టారు పరిధిలోని అయ్యగారి పేట -2 కేంద్రంలో బుధవారం పోషణ అభియాన్ ప్రోగ్రాం సెక్టార్ సూపర్ వైజర్ యు. మహాలక్ష్మి ఆధ్వర్యంలో జరిగింది. సెక్టారు పరిధిలోని ఆయా కేంద్రాల టీచర్లు పోషణ అభియాన్ కార్యక్రమంలో తక్కువ ఖర్చుతో కూడిన ఎక్కువ పోషకాలు ఉన్నటువంటి ఆహార పదార్థాలను తయారీ చేసిన పదార్థాలు మరియు వివిధ రకాల పోషక విలువలున్న ఆకుకూరలను స్టాల్స్‌గా ఏర్పాటు చేయగా, పీవో కనకదుర్గ, తల్లులు, పిల్లలు తిలకించారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రాల్లోకి వచ్చిన గర్భిణులు, బాలింతలు, పిల్లలకు ప్రభుత్వం అందిస్తున్నటువంటి పోషకాహార పదార్థాలను వారికి అందించాలని ఆయా కేంద్రాల టీచర్లకు సూచించారు. శామ్మామ్ పిల్లలు తీవ్ర లోప పోషణ మరియు బరువు తక్కువ ఉన్న పిల్లలకు ఆహారం పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తల్లులకు కనకదుర్గ వివరించారు. ప్రతి నెల పిల్లల బరువు తీయించడం వల్ల పెరుగుదల అంచనా వేయడం, భవిష్యత్‌లో వచ్చే అనారోగ్య సమస్యలను ముందుగా బరువు పెరుగుదలను బట్టి తెలుసుకోవచ్చని ఆమె వివరించారు. ప్రతి నెల పిల్లల బరువు తూయడం వల్ల తక్కువ బరువు ఉన్నటువంటి పిల్లలను గుర్తించి కేంద్రం నుండి బలమైన పోషకాహారం గల పదార్థాలను అందించవచ్చని పీవో కనకదుర్గ సూచించారు. పోషణ అభియాన్ మాస కార్యక్రమంపట్ల తల్లులు, పిల్లలు , అంగన్‌వాడీ టీచర్లు ర్యాలీలో పాల్గొనగా, అనంతరం సెక్టార్ సూపర్ వైజర్ యు. మహాలక్ష్మీ, ప్రాజెక్టు అధికారి ఎన్. కన కదు ర్గలు ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు రామ్ తునీసా, రాధ, స్వాతి, శకుంతల, కమల, మంగ తాయారు, భారతి పాల్గొ నగా, ఆశా వర్కర్లు యేసు కుమారి, వరలక్ష్మీ, వెంకటమ్మ పాల్గొన్నారు.



# మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

## 100 మంది మహిళలకు కుట్టు మిషన్లు అందించిన ఎమ్మెల్యే

సత్తుపల్లి, సెప్టెంబర్ 25, (ప్రభాతవార్త):

మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందినప్పుడే తద్వారా సమాజం అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయ దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డా. మట్టా దయానంద్ విజయ్ కుమార్‌లు అన్నారు. సత్తుపల్లి జేవీఆర్ డిగ్రీ కళాశాల ఆవరణలో హోప్ మినిస్ట్రీస్ సంస్థ వారిచే పేద కుటుంబాలకు 100 మంది మహిళలకు బుధవారం 100 కుట్టు మిషన్లను ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయి దయానంద్ దంపతులు అంద జేయడం జరిగింది. హోప్ మినిస్ట్రీస్ సంస్థ కార్యక్రమాలు ముందుండి నిర్వహిస్తున్న అలవాల కరుణాకర్‌కు ఈ సందర్భంగాఎమ్మెల్యే డా. రాఘమయి దయానంద్ దంపతులు అభినందించారు. మహిళలకు ఉచితంగా అందించిన ఈ కుట్టు మిషన్ల ద్వారా ఆర్థికంగా ప్రతి ఒక్కరు కూడా అభివృద్ధి చెందాలని ఎమ్మెల్యే సూచించారు. సంస్థ ఉచితంగా అందించిన ఈ కుట్టు మిషన్లను మహిళలు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా బలపడినప్పుడే ఆ సంస్థకు మీరు పేరు తెచ్చిన వారవుతారని ఈ సందర్భంగా మహిళలను ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఆ సంస్థ ప్రముఖులు అలవాల కరుణాకర్, ఎఎంసి చైర్మన్ దోమ ఆనంద్, సొసైటీ ఉపాధ్యక్షులు గాదె చెన్నారావు, కాంగ్రెస్ నాయకులు పింగలి శామ్యూల్, కమల్ పాషా పలువురు మహిళలు, వారితో పాటు హోప్ మినిస్ట్రీ సంస్థ బాధ్యులు హాజరైన వారిలో ఉన్నారు.



# వెంకటేశ్వరరెడ్డికి నివాళులర్పించిన మంత్రి తుమ్మల, ఎమ్మెల్యే రాగమయి

తల్లాడ, సెప్టెంబర్ 25, (ప్రభాతవార్త)

గుండెపోటుతో మృతిచెందిన ముద్దునూరు మాజీ సర్పంచ్ యరమల వెంకటేశ్వరరెడ్డి పార్ధీవదేహానికి రాష్ట్ర వ్యవసాయశాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, సత్తుపల్లి శాసనసభ్యురాలు మట్టా రాగమయి దయానంద్, కాంగ్రెస్ నాయకులు డాక్టర్ దయానంద్, నీటిపారుదల శాఖ కార్పోరేషన్ చైర్మన్ మువ్వా విజయబాబు, పొంగులేటి క్యాంప్ ఆఫీస్ ఇంఛార్జి టి. దయాకర్‌రెడ్డి, రాష్ట్ర గృహనిర్మాణ శాఖ వర్క్ ఇన్స్‌పెక్టర్ల సంఘం గౌరవ అధ్యక్షులు బొగ్గుల వెంకట్రామిరెడ్డి నివాళులర్పించారు. వెంకటేశ్వరరెడ్డి పార్థీవదేహాన్ని కడసారి చూసేందుకు వందలాది సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు తరలిరాగా రంగాపురంలో విషాదం నెలకొంది.

**పలువురు నివాళులు...**

యరమల వెంకటేశ్వర్‌రెడ్డి మరణ వార్త తెలియగానే కాంగ్రెస్, బీఆర్ఎస్, సిపిఎం నాయకులు తరలివచ్చారు. ఈ సందర్భంగా పార్ధీవ దేహంవద్ద నాయకులు కాపా సుధాకర్, దిరిశాల నరసింహారావు, దుందేటి వీరారెడ్డి, గోపిశెట్టి వెంకటేశ్వర్లు, రెడ్డెం వీరమోహన్‌రెడ్డి, ప్రముఖ కాంట్రాక్టర్ జక్కంపూడి కిషోర్, అనుమోలు బుద్ధిసాగర్, సామినేని రామప్పారావు, ఎర్రి నరసింహారావు, ఓబుల సీతారామిరెడ్డి, బండి బాలశౌరి, తుమ్మలపల్లి రమేష్, శీలం సత్యనారాయణరెడ్డి, అన్నెం కోటారెడ్డి నివాళులర్పించారు.



# ప్రాథమిక విద్యకు తూట్లు పొడిచే విధంగా ప్రభుత్వం మార్గదర్శకాలు

## - ఖాళీ స్థానాల్లో డిఎస్‌సి ద్వారా ఉపాధ్యాయులను భర్తీ చేయాలి

తల్లాడ, సెప్టెంబర్ 25, (ప్రభాతవార్త

ఉపాధ్యాయులను సర్దుబాటు పేరుతో విద్యాసంచాలకులు విడుదల చేసిన రేషన్‌లైజేషన్ మార్గదర్శకాలు ప్రాథమిక హక్కులకు తూట్లు పొడిచే విధంగా ఉన్నాయని జిల్లా అధ్యక్షుడు యనమద్ది వెంకటేశ్వర్లు ఆందోళన వ్యక్తం చేశారు. బుధవారం తల్లాడలో మాజీ అధ్యక్షులు షేక్ రఫిక్ పాషా అధ్యక్షతన జరిగిన సమావేశంలో కార్యదర్శిభాస్కర్, వార్షిక నివేదిక ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో యనమద్ది మాట్లాడుతూ రేషనలైజేషన్‌లో పేరుతో వచ్చిన మార్గదర్శకాలను ప్రభుత్వం తక్షణమే మార్పు చేయాలని కోరారు. జీఓ 25 ప్రకారం ప్రాథమిక పాఠశాలల్లో 60 మంది విద్యార్థులకు ఇద్దరు ఉపాధ్యాయులు, 90 మందికి ముగ్గురు ఉపాధ్యాయులు, ఉన్నత పాఠశాలల్లో 220 మందివిద్యార్థులకు ఏడుగురు ఉపాధ్యాయులు ఉండేలా సర్దుబాటు చేయాలని పాఠశాల విద్యాశాఖ నిర్ణయం తీసుకోవడం శోచనీయం అని విమర్శించారు. వర్క్ అడ్జెస్ట్‌మెంట్ పేరుతో ఉపాధ్యాయులను ఆందోళనకు గురిచేయవద్దని కోరారు. ఎక్కడైనా విద్యార్థుల సంఖ్య అధికంగా ఉంటే వారిని సర్దుబాటు చేసే ఉపాధ్యాయులకు తమ సంఘం వ్యతిరేకం కాదన్నారు. ఉపాధ్యాయుల జీపిఎఫ్, పిఎస్‌జిఎల్ఐ, నెలలు గడుస్తున్నా మంజూరు చేయకపోవడం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఆర్. రంగారావు, అసోసియేట్ అధ్యక్షులు ఆర్. బ్రహ్మారెడ్డి పాల్గొన్నారు.







# నేడు దివ్యాంగులకు ఉచిత బస్‌పాస్ మేళా

పెనుబల్లి, సెప్టెంబర్ 25, (ప్రభాతవార్త

మండల పరిధిలోని వియం. బంజర శ్రీ రాజసాయి మందిరం నందు (ఆర్టిసి బస్టాండ్ దగ్గర) 50% రాయితీతో కూడిన బస్ పాస్‌లను దివ్యాంగులకు ఉచితంగా అందించనున్నట్లు సత్తుపల్లి డిపో మేనేజర్ యు. రాజ్యలక్ష్మి తెలిపారు. శ్రీరాజ సాయి మందిర నిర్వాహకులు జెన్నారెడ్డి ఆర్థిక సహకారంతో అర్హులైన దివ్యాంగులందరికీ 50% రాయితీతో కూడిన బస్‌పాస్‌లను అందించనున్నట్లు ఆమె తెలిపారు. దివ్యాంగులు ఈ పాస్‌లతో పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్, డీలక్స్ బస్సులలో 50% రాయితీతో ప్రయాణించవచ్చని, మండల పరిధిలోని అర్హులైన దివ్యాంగులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

# పెనుబల్లి మండల నూతన ఎంఈఓగా ఎస్. సత్యనారాయణ

పెనుబల్లి, సెప్టెంబర్ 25, (ప్రభాతవార్త

పెనుబల్లి మండల నూతన విద్యాశాఖ అధికారిగా వియం. బంజర్



హైస్కూల్ హెచ్ఎం ఎస్. సత్యనారాయణ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎంఈఓను పిఆర్‌టియు మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సురేష్‌బాబు, మహేష్, యూటిఎఫ్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వీరస్వామి, ఎన్‌హెచ్. ప్రసాద్, టిపిటిఎఫ్ ప్రధాన కార్యదర్శి డి. శ్రీను, ఉపాధ్యాయులు వనమా నాగేశ్వరరావు, వివి. రామారావు, మేకల వెంకటేశ్వర్‌రావు, సిహెచ్. భాస్కర్‌రావు, వంగా రామారావు, సోమ్లా నాయక్, పుల్లారావు తదితరులు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

# మున్సిపాలిటీ ఆధ్వర్యంలో స్వేచ్ఛతపై వ్యాస రచన పోటీలు

సత్తుపల్లి, సెప్టెంబర్ 25, (ప్రభాతవార్త):

సత్తుపల్లి పురపాలక సంఘం పరిధిలో స్వేచ్ఛత ఈ సేవా కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ కమిషనర్ ఎం. రవి బాబు ఆధ్వర్యంలో పట్టణ లోని పలు ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థినీ, విద్యార్థులకు బుధవారం స్వేచ్ఛత పై వ్యాసరచనల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలలకు చెందిన విద్యార్థినీ, విద్యార్థులు హాజరై స్వేచ్ఛతపై వ్యాస రచన పోటీల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్లు, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

# సత్తుపల్లి ఎంఈవోగా రాజేశ్వరరావు

సత్తుపల్లి, సెప్టెంబర్ 25, (ప్రభాతవార్త):

సత్తుపల్లి మండల విద్యాశాఖ అధికారిగా నక్కా రాజేశ్వరరావును నియమిస్తూ ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. మండలంలోని కాకర్లపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్‌లో హెడ్ మాస్టర్‌గా విధులు నిర్వహిస్తున్న నక్కా రాజేశ్వరరావును ఎంఈవోగా ఉన్నతాధికారులు నియమించడంతో ఆయన బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు ఇక్కడ ఎంఈవోగా పని చేసిన భూక్యా రాములు బదిలీపై వెళ్లడంతో ఈ పోస్టు ఖాళీ అయింది. ఎంఈవోగా వచ్చిన రాజేశ్వరరావు కుంచపర్తి మరియు సత్తుపల్లి పాత సెంటర్ జెడ్పి హైస్కూల్, కాకర్లపల్లిలో విధులు నిర్వహించారు. ఈయన 29 సంవత్సరాలు ఉపాధ్యాయుడిగి, 25 ఏళ్ల హెడ్ మాస్టర్‌గా విధులు నిర్వహించిన అనుభవం ఉండటంతో ఈయనను ఎంఈవోగా నియమించడం జరిగింది.ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎంఈవో రాజేశ్వరరావును ఎంఈవో కార్యాలయంలో పట్టణంలోని పలువురు హెచ్ఎంలు, ఉపాధ్యాయ సంఘాల వారు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# మీసేవ కేంద్రాల ద్వారా మరో 9 సేవలు

**-ఆన్‌లైన్ ద్వారానే ఆ సర్టిఫికెట్‌లు**

**-గత ఆగస్టు 29న జారీ అయిన ప్రభుత్వ ఉత్తర్వులు**

**-28 రోజులైనా మండల తహసీల్దార్‌లకు అందని ఆదేశాలు**

*నేలకొండపల్లి, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త:*







రెవెన్యూశాఖ ద్వారా జారీ చేసే మరో తొమ్మిది రకాల సేవలను ఇకపై ఆన్‌లైన్‌లో మీసేవ కేం ద్రాల ద్వారా జారీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ మేరకు గత ఆగస్టు 29వ తేదీన రాష్ట్ర చీఫ్ కమీషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ (సిసిఎల్‌పి) ఎన్.మాధవిదేవి ఉత్తర్వులు జారీ చేసారు. వాటి అమలుకు జిల్లా కలక్టర్‌లు తగు చర్యలు తీసుకోవాలని ఆఉత్తర్వులలో పేర్కొన్నారు. వివిద ప్రభుత్వ శాఖలు అందించే సేవలను ప్రజలకు త్వరితగతిన, సులభంగా అందించాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం మీ సేవ కేంద్రాలను ఏర్పాటు చేసింది. వాటి ద్వారా రెవెన్యూ, పోలీస్, మున్సిపల్, రిజిస్ట్రేషన్‌ల వంటి 36 ప్రభుత్వ శాఖలకు సంభందించిన 360 రకాల సేవలను ఆన్‌లైన్‌లో అంది స్తోంది. ఈ సేవలను పొంద ుదంలో అటు ధరఖాస్తు దారు లకు, వాటి జారీలో రెవెన్యూ అధికారులకు తలెత్తుతున్న ఇబ్బం దులను గుర్తించిన ప్రభుత్వం మ్యానువల్ విధానానికి పూర్తిగా స్వస్తి పలికింది. రెవెన్యూశాఖ ద్వారా జారీ చేసే మరో తొమ్మిది రకాల సేవలను ఇకపై ఆన్‌లైన్‌లోనే మీ సేవ కేంద్రాల ద్వారా జారీ చేయాలని సదరు ఉత్తర్వులలో స్పష్టం చేసారు. దీంతో మీ సేవ కేంద్రాల ద్వారా అందించే సేవలు 369కి చేరనున్నది. అయితే ఈ ఉత్తర్వులు జారీ అయి నేటికి 28 రోజులు అవుతున్నా ఇప్పటి వరకు మండల తహసీల్దార్ కార్యాలయాలకు జిల్లా కలక్టరేట్ నుంచి ఆదేశాలు అందలేదని తెలుసో ్తంది. ఇప్పటి వరకు రెవెన్యూశాఖ ద్వారా మ్యానువల్‌గా అందచేస్తున్న 9 రకాల సేవలను ఇక నుంచి ప్రభుత్వం ఆన్‌లైన్ ద్వారా అందజేయాలని నిర్ణయించింది. ఇందులో విద్య, ఉద్యోగార్దులకు అవసరమయ్యే సేవలు ఉన్నాయి. ఇప్పటి వరకు కుల, ఆదాయ, నివాస ధ్రువీకరణ పత్రాలు మీ సేవ ద్వారానే ఆన్‌లైన్‌లో ఇస్తున్నారు. ఈ సర్టిఫికెట్‌లు రెండవసారి తీసుకుంటే తహసీల్దార్ కార్యాలయంలో మ్యానువల్‌గా పొందాల్సి ఉంది. ఇప్పుడు మీ సేవ ద్వారా పొందేలా చర్యలు చేపడుతున్నారు. అలాగే, గ్యాప్ సర్టిఫికెట్, పేరు మార్పిడి, స్దానిక నిర్దారణ, క్రిమిలేయర్, నాన్‌క్రిమిలేయర్, మార్కెట్ వాల్యూ సర్టిఫైడ్, ఖాస్రా, సెస్లా పహనీ, ఆర్‌వోఆర్, ఐబి రికార్డులు ఇక నుంచి ఆన్‌లైన్‌లోనే ఇచ్చేందుకు చర్యలు చేపడుతున్నారు. ప్రజలు ఇక నుంచి మీ సేవ కే ంద్రాల ద్వారా ధరఖాస్తులు చేసుకుంటే ఆన్‌లైన్ ద్వారా ఇచ్చే ఏర్పాట్లు చేస్తున్నారు.

# దీన్‌దయాళ్ ఉపాధ్యాయ ఆశయాల సాధన కోసం కృషి చేయాలి

**-బిజేపి జిల్లా ప్రధాన కార్యదర్శి నున్నా రవికుమార్ పిలుపు**

*నేలకొండపల్లి, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త:*



బిజేపి వ్యవస్దాపకులు పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ ఆశయాల సాధన కోసం కృషి చేయాలని బిజేపి జిల్లా ప్రధాన కార్యదర్శి నున్నా రవికుమార్ పిలుపు నిచ్చారు. బుధవారం నేలకొండపల్లి నందు మండల బిజేపి పార్టీ ఆధ్వర్యంలో పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ జయంతిని ఘనంగా నిర్వహించారు. తొలుత పండిట్ దీన్‌దయాళ్ చిత్రపటంకు ఆయన పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నున్నా రవికుమార్ మాట్లాడుతూ ఏకాత్మ మానవతావాద అంత్యోదయ సిద్దాంత రూపకర్త ఇద్దరితో మొదలై అంచెలంచెలుగా ఎదిగి ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీగా విస్తరించిన బిజేపి పార్టీ వ్యవస్దాపకులు పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ అని ఆయన చెప్పారు. దీన్‌దయాళ్ చూపిన మార్గంలో బిజేపి అగ్రనేత ప్రధానమంత్రి నరే ంద్రమోడి ప్రజా సంక్షేమ పధకాలకు, వికసిత్ భారత్ నిర్మాణానికి మద్దతుగా ఉండాలని, సమాజంలో చిట్టచివరి నిరుపేదలకు కూడా ప్రభుత్వ ఫలాలు అందాలన్నారని చెప్పారు. ప్రతి పోలింగ్ బూత్ పరిధిలో 100మందిని పార్టీ సభ్యులుగా చేర్పించి బిజేపి పార్టీ బలోపేతం చేసేందుకు పని చేయాని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా బిజేపి సీనియర్ నాయకుడు భవనాసి దుర్గారావును బిజేపి నాయకులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల బిజేపి నూతన ధ్యక్షుడు పాగర్తి సుధాకర్, తాజామాజీ మండల బిజేపి అధ్యక్షుడు మన్నె కృష్ణారావు, బిజేపి యువమోర్చా జిల్లా అధ్యక్షుడు అనంత ఉపేందర్, బిజేపి మైనార్టీ మోర్చా రాష్ట్ర కార్యవర్గసభ్యుడు షేక్.షరీఫుద్దీన్, మండల బిజేపి మైనార్టీ మోర్చా అధ్యక్షుడు సయ్యద్ మొహినుద్దీన్, మండల బిజేపి నాయకులు గెల్లా చక్రపాణి, కాళింగ వెంకటేశ్వర్లు, కనకబండి రమేష్, మన్నె రాధాకృష్ణ, కందరబోయిన వెంకటరమణ, కట్టా అప్పారావు, గోవిందు, గోపి, రామకృష్ణ, శక్తి కేంద్రం ఇంచార్జ్‌లు తదితరులు పాల్గొన్నారు.

# మైసమ్మతల్లి గుడి వద్ద పూజలు చేసిన ఏఎంసి చైర్మన్

*నేలకొండపల్లి, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త:*

నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు బుధవారం వ్యవసాయ మార్కెట్ ఆవరణ లోని మైసమ్మతల్లి గుడి వద్ద ప్రత్యేక పూజలు చేసారు. అనంతరం వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములుకు నాచేపల్లి గ్రామంకు చెందిన రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. అలాగే, ఏఎంసి చైర్మన్ వెన్నపూసల సీతారాములును డిసిసిబి మాజీ అధ్యక్షుడు కూరాకుల నాగభూషణంతో పాటు ఖమ్మం నగరంకు చెందిన పలువురు ప్రముఖులు మర్యాద పూర్వకంగా కల్సి సన్మానించారు.



# పాఠశాల విద్యార్థులకు స్కూల్ బ్యాగ్‌లు పంపిణీ దృశ్యం

**అమ్మగూడెం పాఠశాల విద్యార్దులకు స్కూల్ బ్యాగ్‌లు పంపిణీ**

*నేలకొండపల్లి, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త:*

అమ్మగూడెం గ్రామం లోని ప్రభుత్వ ప్రాధమిక పాఠశాల నందు చదువుతున్న పేద విద్యార్దులకు బుధవారం ఖమ్మం నగరంకు చెందిన చేతన ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్కూల్ బ్యాగులు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో అమ్మగూడెం ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తేజావత్ వెంగళరావు, చేతన ఫౌండేషన్ సభ్యులు ముత్తినేని సురేష్, చంద్రకాని నవీన్, షేక్.రషీద్, పాఠశాలల ఉపాధ్యాయులు జ్యోతిర్మయి, విద్యార్దుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.






# సెల్‌టవర్ ఏర్పాటు చేయవద్దంటూ ఎంపిడివోకు గ్రామస్తుల వినతి

*నేలకొండపల్లి, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త:*



బైరవునిపల్లి గ్రామం నందు ప్రజల నివాసాల మధ్యన ఎయిర్‌టెల్ సెల్‌టవర్ ఏర్పాటు చేయడాన్ని వెంటనే నిలుపుదల చేయాలని బైరవునిపల్లి గ్రామ ప్రజలు డిమాండ్ చేసారు. ఈ మేరకు బుధవారం నేలకొండపల్లి ఎంపిడివో యం.యర్రయ్యకు వారు వినతిపత్రం అందచేసారు. భైరవునిపల్లి గ్రామం లోని పాతకాలనీలో నివసిస్తున్న తమ నివాసాల మధ్యన తమను ఏమాత్రం సంప్రదించకుండా వేరొక వ్యక్తికి చెందిన స్దలంలో ఎయిర్‌టెల్ సెల్‌టవర్ ఏర్పాటు చేస్తున్నారని, దీని వలన వచ్చే రేడియేషన్ వలన తాము తీవ్ర అనారోగ్యం పాలయ్యే అవకాశం ఉందని వారు చెప్పారు. తమకు ఇబ్బందికరంగా మారనున్న ఎయిర్‌టెల్ సెల్‌టవర్ ఏర్పాటును తక్షణమే విరమింప చేయాలని వారు కోరారు. స్దానిక ఎంపిడివోకు వినతిపత్రం అందచేసిన వారిలో పి.రామకృష్ణ, సైదులు, రామదాసు, వెంకటేశ్వర్లు, రమణ, పెద్దపాక నారాయణ తదితరులు ఉన్నారు.

# కుట్టుమిషన్ శిక్షణ కేంద్రంను సద్వినియోగం చేసుకోండి

**-సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు బండి రమేష్ పిలుపు**

*నేలకొండపల్లి, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త:*




వచ్చే అక్టోబర్ 4వ తేదీన నేలకొండపల్లి లోని సిపిఎం పార్టీ కార్యాలయం నందు ఎన్‌టిఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో మహిళా సాధికారత, స్వయం సమృద్ధి కోసం ఏర్పాటు చేయనున్న కుట్టు మిషన్ శిక్షణ కేంద్రంను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు బండి రమేష్‌పిలుపు నిచ్చారు. బుధవారం నేలకొండపల్లి లోని సిపిఎం కార్యాలయం నందు సిపిఎం మండల కమిటి సమావేశం ఆపార్టీ నాయకుడు గుడవర్తి నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో బండి రమేష్ మాట్లాడుతూ సిపిఎం పార్టీ ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించడమే కాక విస్తృతంగా సేవా కార్యక్రమాలను కూడా నిర్వహిసో ్తందని ఆయన చెప్పారు. ప్రజలకు ఆర్దిక, ఆరోగ్యకర విషయాలలోను ప్రజలకు అండగా ఉండి భరోసా కల్పించేందుకు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, షేక్.బషీరుద్దీన్, నేలకొండపల్లి మండల సిపిఎం కార్యదర్శి కేవి రామిరెడ్డి, మండల సిపిఎం నాయకులు ఏటుకూరి రామారావు, రచ్చ నర్సింహరావు, రాసాల కనకయ్య, పగిడికత్తుల నాగేశ్వరరావు, ఎడ్ల తిరుపతిరావు, దేగల వెంకటేశ్వరరావు, బెల్లం లక్ష్మీ, మారుతి కొండలరావు, శీలం అప్పారావు, బలుసు ప్రమీల, పెద్దిరాజు నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ప్రధాన ఆస్పత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్





## రోగులకు మెరుగైన వసతులతో వైద్య సేవలు అందించాలి - జిల్లా కలెక్టర్ ముజామ్మిల్‌ఖాన్

### ఆసుపత్రికి అవసరమైన పరికరాలు, సౌకర్యాల ప్రతిపాదనలు సమర్పించాలి

**ఖమ్మం, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త:**
ప్రభుత్వ ఆసుపత్రికి వైద్యం కోసం వచ్చే రోగులకు మెరుగైన వసతులతో వైద్యసేవలు అందించాలని జిల్లా కలెక్టర్ ముజామ్మిల్‌ఖాన్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ జిల్లా ప్రధాన ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రధాన ఆసుపత్రిలోని క్వాజువాలిటి, ఏఎంసి, జనరల్‌వార్డులు,వెయింటింగ్‌హాల్, ఐసియు, ఫార్మసి, మెడికల్ రూమ్‌లు, ఓపి, ఫిజియోథెరపి రూమ్‌లను కలెక్టర్ పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చిన రోగుల సహాయకులతో కలెక్టర్ మాట్లాడి అందుతున్న సేవలు, ఆస్పత్రిలో ఏవైనా సమస్యలు ఉన్నాయా అని ఆరా తీశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ మాట్లాడుతూ ఆసుపత్రిలో ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలన్నారు. ఆసుపత్రికి అవసరమైన పరికరాల, సౌకర్యాల గురించి ప్రతిపాదనలు త్వరగా అందించాలని కలెక్టర్ తెలిపారు. ఆసుపత్రిలో రోగులకు అందించే పౌష్టికాహారం, భోజనం రుచికరంగా, పౌష్టికాహారంతో కూడుకున్నదై ఉండాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఆసుపత్రిలో మందుల రికార్డులు, ఇతర రికార్డుల నిర్వహణ పక్కాగా ఉండాలని కలెక్టర్ తెలిపారు. ఆసుపత్రిలోని ఆర్‌ఓబి ప్లాంట్ నిర్వహణ వివరాలు తెలుసుకున్న కలెక్టర్ అవసరాల మేరకు నూతన ప్లాంట్ ఏర్పాటుకు ప్రతిపాదనలు అందించాలని అన్నారు. టూ వీలర్ పార్కింగ్ నిర్వహణ గురించి అడిగి తెలుసుకున్నారు. పార్కింగ్‌కు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. ఆస్పత్రిలో పారిశుద్ధ్య నిర్వహణ పట్ల నిరంతరం అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఆసుపత్రికి వచ్చిన రోగికి వైద్యం నిమిత్తం ఏ విభాగం ఎక్కడ ఉంటుందో తెలిసేలా చర్యలు తీసుకోవాలని టాయిలెట్ మరమ్మత్తు పనులు వెంటనే పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. హెచ్డిఎస్ కమిటీ ఏర్పాటుకు చర్యలు చేపట్టాలన్నారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ డా.రాజేశ్వరరావు, ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.కిరణ్‌కుమార్, సిఎస్‌ఆర్‌ఎంఓ డా.కళావతిబాయి, డిప్యూటీ సీఎస్‌ఆర్‌ఎంఓ డా.రాంబాబు, వైద్యాదికారులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.



## దివ్యాంగులు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలి

### - జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి భానుమతి

**చుంచుపల్లి, సెప్టెంబర్ 25 – ప్రభాతవార్త:**
దివ్యాంగులకు అంగవైకల్యం అడ్డు కాదని, ఆత్మన్యూనత బావాన్ని పక్కనపెట్టి ఆత్మస్థైర్యంతో ముందడుగు వేస్తే సాధించలేనిది ఏమీ లేదని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి భానుమతి అన్నారు. ప్రపంచ బదిరుల దినోత్సవం సందర్భంగా బుధవారం కొత్తగూడెంలోని బాబూక్యాంప్‌లో ఉన్న భవిత సెంటర్‌లో మూగ, చెవిటి పిల్లలకు మెడికల్ క్యాంపును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా న్యాయమూర్తి మాట్లాడుతూ.. అంగవైకల్యాన్ని జయించి చాలా మంది దివ్యాంగులు అనేక రంగాల్లో విజేతలుగా రాణించాలని కొనియాడారు. కొత్తగూడెంలోని పన్నాలాల్ ఎక్స్‌టైల్ అధినేత సరంజన్ కుమార్ అగర్వాల్ బదిరులకు ఇనికిడి మిషన్‌ను న్యాయమూర్తి చేతుల మీదుగా అందించారు. పిల్లలకు బిస్కెట్, చాక్లెట్లును న్యాయమూర్తి అందించారు. బార్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ, పురుషోత్తంరావు, డాక్టర్ ఎం.రాధామోహన్, న్యాయవాదులు అడపాల పార్వతి, మెండు రాజమల్లు, ఎంఈవో జుంకీలాల్ తదితరులు పాల్గొన్నారు.



## తల్లిదండ్రుల ఆకాంక్షలను నెరవేర్చాలి

### - జిల్లా పోలీస్ కమిషనర్ సునీల్ దత్

**క్రైం ఖమ్మం సెప్టెంబర్ 25, ప్రభాతవార్త :**
తల్లిదండ్రుల ఆకాంక్షలను నెరవేర్చాలని జిల్లా పోలీస్ కమీషనర్ సునీల్‌దత్ సూచించారు. తెలంగాణ రాష్ట్ర పోలీస్ అకాడమీలో తొమ్మిది నెలల పాటు విజయవంతంగా శిక్షణ పూర్తి చేసుకున్న సబ్‌ఇన్సెపెక్టర్లను బుధవారం అభినందించారు. ఖమ్మం కమీషనర్‌కు కేటాయించిన ఐదుగురు శిక్షణ పూర్తయిన వారినుద్దేశించి మాట్లాడుతూ అప్పగించిన శాఖా పరమైనబాధ్యతలు సక్రమంగా నిర్వహించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్‌కు పూల మొక్కను అందజేశారు.

## రోడ్డు ప్రమాదాలను సమన్వయంతో నివారించాలి : కలెక్టర్ జితేశ్ వి పాటిల్



**కొత్తగూడెం కలెక్టరేట్, సెప్టెంబర్25 – ప్రభాతవార్త:**
రహదారి ప్రమాదాల్లో ఎవరూ ప్రాణాలను కొల్పోకుండా, వైకల్యాలు సంభవించకుండా ప్రమాదాల నివారణకు అన్నిశాఖలు కృతనిశ్చయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ జితేశ్ వి పాటిల్ అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లో రోడ్డుభద్రతపై జిల్లాస్థాయి అధికారులతో సమీక్షా సమావేశాన్ని జిల్లా కలెక్టర్ జితేశ్ వి పాటిల్, ఎస్పీ రోహిత్‌రాజ్‌లు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతు అన్ని పోలీస్‌స్టేషన్ల పరిధిలో రోడ్డు ప్రమాదాల వివరాలను నమోదు చేయాలన్నారు. రహదారి నిబంధనలపై విద్యార్థులకు పాఠశాల స్థాయి నుంచి అవగాహనను కల్పించాలన్నారు. రోడ్లపై కేజీవీల్స్ తిరగకుండా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ప్రమాదాల నివారణకు జాతీయ రహదారి సమీప గ్రామాల్లో పోలీసు కళాబృందాలతో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. రహదారి ప్రమాదాల్లో తొలుత స్పందించే అవకాశమున్న పెట్రోలు బంకులు, దాబాల్లో పనిచేసే వారికి, యువతకు ప్రథమ చికిత్స, సీపీఆర్‌పై అవగాహన కల్పించాలన్నారు. జిల్లా పరిధిలో ప్రమాదాలు జరిగే బ్లాక్‌స్పాట్‌లను గుర్తించామన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ లేకుండా వాహనాలను నడపవద్దన్నారు. ప్రమాద అవకాశాలు ఉన్నచోట సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని, ఓవర్‌లోడింగ్ వాహనాలపై చర్యలు తీసుకోవాలని రవాణాశాఖాధికారి సూచించారు. ఈ కార్యక్రమంలో రవాణాశాఖాధికారి సదానందం, పంచాయతీరాజ్ ఈఈ శ్రీనివాసరావు, ఆర్‌అండ్‌బీ ఈఈ వెంకటేశ్వరరావు, ట్రైబల్ వెల్ఫేర్ ఈఈ తానాజీ, వైద్యాశాఖాధికారి భాస్కర్‌నాయక్, డీసీహెచ్‌ఓ రవిబాబు, కొత్తగూడెం, పాల్వంచ, మణుగూరు, ఇల్లెందు మున్సిపల్ కమిషనర్లు, కొత్తగూడెం ఆర్టీసీ డీపో అధికారి, తదితరులు పాల్గొన్నారు.

## సరైన న్యాయం జరగాలంటే నేర దర్యాప్తు కీలకం

### - పోలీస్ డ్యూటీ మీట్ సమీక్షతో మమేకం
### - జిల్లా నుండి అన్ని విభాగాల వారు హాజరు
### - జాతీయస్థాయి పోలీస్ డ్యూటీ మీట్‌కు గుర్తింపు
### - జిల్లా పోలీస్ కమిషనర్ సునీల్‌దత్

**క్రైం ఖమ్మం సెప్టెంబర్ 25, ప్రభాతవార్త :**



సరైన న్యాయం జరగాలంటే నేర దర్యాప్తు కీలకమని పోలీస్ డ్యూటీ మీట్ సమీక్షతో మమేకంకావాలని జిల్లా పోలీస్ కమీషనర్ సునీల్‌దత్ సూచించారు. నగరంలోని పోలీస్‌శిక్షణా కేంద్రం కార్యాలయంలో బుధవారం జిల్లా స్థాయిపోలీస్ డ్యూటీ మీట్ కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ కంప్యూటర్, ఫోరెన్సిక్ సైన్స్, ఫింగర్‌ప్రింట్, హ్యాండ్లాంగ్, లిఫ్టింగ్, ప్యాకింగ్ విభాగం, బాంబు డిస్పోజల్ స్క్వాడ్, పోలీస్ జాగిలాల విభాగంలో ట్రాకింగ్, ఎక్స్‌ప్లోజివ్ విభాగాల్లో పోటీలు, ఫోటోగ్రఫి, వీడియోగ్రఫి నిర్వహించామన్నారు. సాంకేతిక పరిజ్ఞానం కేసుల దర్యాప్తులో మెళకువలు నేర్చుకునేందుకు పోలీస్ డ్యూటీ మీట్ దోహదపడుతుందన్నారు. జాతీయస్థాయి పోలీస్ డ్యూటీ మీట్‌కు గుర్తింపు ఉంటుందని తద్వారా చక్కని అవకాశం ఉత్తమ ప్రతిభ చూపిన వారికి రాష్ట్రాల్లో జాతీయ స్థాయిలో వివిధ ప్రాంతాలనుండి పోలీస్ అధికారుల మధ్య సహాకారం, ప్రోత్సాహం లభిస్తుందని సంక్లిష్టమైన కేసులు పరిష్కరించడానికి ఉపయోగపడుతుందన్నారు. పోలీస్ నైపుణ్యాలను ప్రదర్శించడానికి ఆలోచనలను మార్పిడి పోలీసులు చేసుకోవడానికి సైంటిఫిక్ క్రైమ్ ఇన్‌వెస్టిగేషన్ ప్రాముఖ్యతను వివరించారు. పోలీస్ డ్యూటీమీట్‌లో పాల్గొనే వారందరూ తమ అత్యుత్తమ ప్రదర్శన అందించాలని రాష్ట్ర ప్రభుత్వం తరపున ప్రాతినిధ్యం వహించాలని సూచనలు, సలహాలతో తన మనోభావాలను అభిప్రాయాలను వివరించారు. జిల్లా నలుమూలల నుండి ఈ శిక్షణకు 40మంది పోలీస్ అధికారులు హాజరై శిక్షణ పొందారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ నరేష్‌కుమార్ ఏసీపీ రవి, సాంబరాజు, నర్సయ్య పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆస్పత్రుల్లో మెరుగైన వైద్యసేవలందించాలి : కలెక్టర్

**కొత్తగూడెం కలెక్టరేట్, సెప్టెంబర్25 – ప్రభాతవార్త:**
ప్రభుత్వ ఆస్పత్రుల్లో మెరుగైన సేవలను అందించాలని కలెక్టర్ జితేశ్ వి పాటిల్ సూచించారు. బుధవారం పాల్వంచ ప్రభుత్వ ఆస్పత్రిని కలెక్టర్ పరిశీలించారు. ఆస్పత్రి పరిసర ప్రాంతాలు, డ్రైనేజీ నిర్మాణ పనులు, వార్డులు, ల్యాబ్‌రూం, ఫార్మాసీ, ఆపరేషన్ థియేటర్‌లను పరిశీలించి, ఆస్పత్రికి వచ్చిన రోగులు, వృద్ధులు, చిన్నారులు, గర్భిణీ స్త్రీలకు లభిస్తున్న సేవలను కలెక్టర్ ఆరాతీశారు. ఆస్పత్రిలో ఔషధాల కొరత లేకుండా చూడాలని, పరిశుభ్రతకు ప్రాధాన్యతను ఇవ్వాలని ఉద్యోగులకు సూచించారు.



డీసీహెచ్‌ఎస్ రవిబాబు ఆస్పత్రిలో పలు సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లగా సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో డీఎంఅండ్‌హెచ్‌ఓ భాస్కర్‌నాయక్, వివిధశాఖ అధికారులు పాల్గొన్నారు.